http://www.agnidharanews.com

# అగ్నిధార

గురువారం 21 ఆగస్టు 2025

నిజాల నిప్పు కణిక

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



## ప్లానింగ్ లేదు.. సమీక్ష లేదు..

- రైతులను మోసం చేయడంలో కాంగ్రెస్, బీజేపీ దొందూదొందే
- ఎన్నడూ కాంగ్రెస్‌ది సానుకూలమైన చరిత్ర కాదు..
- కాంగ్రెస్ ప్రభుత్వం రాంగనే పోలీసులను పెట్టి ఎరువులు పంచే దుస్థితి ఎందుకు వచ్చింది ?
- నాయకుడికే వ్యవసాయంపై అవగాహన లేదు
- సిగ్గులేని మాటలు మాట్లాడుతుంది..
- రైతుపై నాన్ బెయిలబుల్ కేసు పెట్టారు..
- 51సార్లు ఢిల్లీకి వెళ్లినా 51 బస్తాలు మంజూరు చేయలే..
- ఎరువుల బ్లాక్ మార్కెటింగ్ వెనుక కాంగ్రెస్ వాళ్లే ఉన్నారని అనుమానాలున్నయ్ : కేటీఆర్

## దేశ యువతకు స్ఫూర్తి రాజీవ్ గాంధీ

- అప్పుడు హైటెక్ సిటీపై అవహేళన..
- ఇప్పుడు మూసి ప్రక్షాళనపై విమర్శలు: రేవంత్ రెడ్డి
- రాష్ట్రంలో శాంతి భద్రతలతో కూడిన ఉద్యోగ భద్రత ఇచ్చాం
- రాబోయే పదేళ్లలో వన్ బిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దుతాం
- ఇప్పుడు మూసీ ప్రక్షాళన ఎందుకు అడ్డుకుంటున్నారు.
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్

రాజీవ్ గాంధీ వల్లే ఐటీ రంగంలో చాలా మంది రాణిస్తు న్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. హైదరాబాద్ అభివృద్ధిలో ఉమ్మడి రాష్ట్రంలో సీఎంలుగా వ్యవహరించిన చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాత్ర ఉందని వెల్లడించారు. 1994 నుంచి 2014 వరకు హైదరాబాద్‌ను అప్పటి సీఎంలు అభివృద్ధి చేసినట్లు పేర్కొన్నారు. గూగుల్‌లాంటి ప్రముఖ సంస్థల్లో తెలుగువారు పెద్ద పదవుల్లో ఉన్నారని తెలిపారు. మన ప్రాంత విద్యార్థులు ఇక్కడే చదువుకోవాలని పలు సంస్థలు నిర్మించారని గుర్తు చేశారు. గచ్చిబౌలిలో డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులకు సీఎం శంకుస్థాపన చేశారు. కార్యక్రమానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడారు. “హైటెక్ సిటీ కట్టినప్పుడు అవహేళన చేశారు. - మిగతా3లో



## మేడారం జాతర.. తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం

- మేడారంలో శాశ్వత నిర్మాణాలు, రహదారులు, తాగునీటి సదుపాయాలు, విద్యుత్, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం రూ.150 కోట్లు మంజూరు
- వచ్చే ఏడాది జనవరిలో నిర్వహించబోయే మేడారం మహా జాతర ఎన్నడూ లేని రీతిలో వైభవోపేతంగా జరగనుందని అధికారులు వెల్లడి

## ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ నామినేషన్ దాఖలు





## లోక్‌సభ ముందుకు ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు

- కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్విని వైష్ణవ్
- ఆన్‌లైన్ గేమ్స్, ఈ-స్పోర్ట్స్ మధ్య విభజన చూపించేలా బిల్లు
- నిబంధనల్ని ఉల్లంఘించి ఆన్‌లైన్ గేమ్స్ అందిస్తున్న వారికి మూడేళ్ల వరకు జైలుశిక్ష, లేదా రూ.కోటి వరకు జరిమానా

## 1971 నుంచి అదే దుర్మార్గపు ధోరణి

- ఐరాస వేదికగా పాకిస్థాన్‌పై భారత్ ఫైర్
- మహిళలపై లైంగిక హింస విషయంలో పాకిస్థాన్ సిగ్గుమాలిన రికార్డును కలిగి ఉంది
- అలాంటి దేశం మానవ హక్కుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉంది
- ‘1971లో తూర్పు పాకిస్థాన్‌లో పాక్ సైన్యం మహిళలపై జరిపిన ఘోరమైన లైంగిక నేరాలు చరిత్రలో ఒక సిగ్గుచేటు అయిన రికార్డు





## మద్యం దుకాణాల టెండర్లకు నోటిఫికేషన్

- భారీగా పెరిగిన దరఖాస్తు ఫీజు..!
- రాష్ట్రంలోని మొత్తం 2,620 మద్యం దుకాణాలకు గానూ లైసెన్సుదారుల ఎంపిక ప్రక్రియకు సంబంధించి ఆబ్కారీ శాఖ నోటిఫికేషన్ జారీ
- ప్రస్తుతం ఉన్న మద్యం దుకాణాల లైసెన్సుల గడువు నవంబర్ 30వ తేదీతో ముగియనుంది
- డిసెంబర్ 1వ తేదీ నుంచి మద్యం దుకాణాల ఏర్పాటు కావల్సి ఉంది.
- అప్లికేషన్ రుసుము 3 లక్షల రూపాయలు నాన్ రిఫండబుల్‌గా నిర్ణయించింది రాష్ట్ర ప్రభుత్వం
- జిల్లాల వారీగా ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చేందుకు సన్నాహాలు



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో వైన్స్ షాపు టెండర్లకు రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. రాష్ట్రంలోని మొత్తం 2,620 మద్యం దుకాణాలకు గానూ లైసెన్సుదారుల ఎంపిక ప్రక్రియకు సంబంధించి ఆబ్కారీ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రస్తుతం ఉన్న మద్యం దుకాణాల లైసెన్సుల గడువు నవంబర్ 30వ తేదీతో ముగియనుంది. డిసెంబర్ 1వ తేదీ నుంచి మద్యం దుకాణాల ఏర్పాటు కావల్సి ఉంది. ఈ నేపథ్యంలోనే కొత్త లైసెన్సులను లాటరీ ద్వారా ఎంపిక చేసేందుకు ఎక్సైజ్ శాఖ ఏర్పాట్లు చేస్తోంది. అప్లికేషన్ రుసుము 3 లక్షల రూపాయలు నాన్ రిఫండబుల్‌గా నిర్ణయించింది రాష్ట్ర ప్రభుత్వం. జిల్లాల వారీగా ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది. 2025-2027 సంవత్సరానికి వైన్స్ షాప్ టెండర్ల కు నోటిఫికేషన్ విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం.. ఈసారి లైసెన్స్ దరఖాస్తు ఫీజును అమాంతం పెంచేసింది. గతంలో రూ. 2 లక్షలు ఉన్న దరఖాస్తు - మిగతా3లో



## కాళేశ్వరం కమిషన్‌పై 21న తెలంగాణ హైకోర్టులో విచారణ

హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను రద్దు చేయాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి టి.హరీశ్‌రావులు హైకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై తెలంగాణ హైకోర్టులో గురువారం విచారణ జరగనుంది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో అవకతవకలపై న్యాయ విచారణకు జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్‌ను నియమిస్తూ 2024 మార్చి 14న ప్రభుత్వం జారీ చేసిన జీవో 6ను కూడా అందులో సవాలు చేశారు. ప్రతివాదులుగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి, జస్టిస్ ఘోష్ కమిషన్‌ను పేర్కొన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా నాటి భారత రాష్ట్ర సమితి - మిగతా3లో



## నేను అరెస్టయితే పదవికి రాజీనామా చేశా

- 30 రోజులు జైల్లో ఉంటే పదవి రద్దుపై అమిత్‌షా
- క్రిమినల్ కేసుల్లో అరెస్టయి జైలుకు వెళ్లే ప్రజాప్రతినిధుల పదవులకు చెక్ పెట్టేలా బిల్లు
- కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రవేశపెట్టిన బిల్లుపై ప్రతిపక్షాల వ్యతిరేకత



## లోక్‌సభ ముందుకు కీలక బిల్లు.. శశిథరూర్ కాంగ్రెస్ వ్యతిరేక బాణీ

- కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న సరికొత్త బిల్లుపై కూడా ఆయన పార్టీ అధిష్ఠానానికి భిన్నంగా వ్యాఖ్యలు
- ‘ఇది ఇంగిత జ్ఞానానికి సంబంధించిన విషయం
- ఇందులో నాకు ఎలాంటి తప్పు కన్పించడం లేదు

## ఢిల్లీ సీఎం రేఖా గుప్తాపై దాడి!

‘జన్ సున్‌వాయ్’ నిర్వహిస్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు భాజపా వర్గాలు వెల్లడి

## రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చేందుకే ఆ బిల్లు

- ప్రధాని మోదీ, హెూం మంత్రి అమిత్‌షా రాష్ట్రాలను అస్థిర పర్చేందుకు సరికొత్త పన్నాగాలు పన్నుతున్నారు
- “ఓట్ల దొంగతనం బయటపడిన నాటినుంచి మోదీ-షా సరికొత్త ట్రిక్కుల కోసం చూస్తున్నారు
- నేడు తీసుకొస్తున్న తాజా బిల్లు రాష్ట్ర ప్రభుత్వాలను నేరుగా కూల్చే అవకాశం సీబీఐ, ఈడీకి అప్పజెబుతుంది
- తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు



# రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చేందుకే ఆ బిల్లు

**ఇంటర్నెట్‌డెస్క్:** ఈడీ, సీబీఐ వంటి దర్యాప్తు సంస్థలను వాడి రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చేందుకు వీలుగా కేంద్ర ప్రభుత్వం సరికొత్త బిల్లు తీసుకొస్తోందని తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు ఆరోపించారు. ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ సాకేత్ గోఖలే మాట్లాడుతూ ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్‌షా రాష్ట్రాలను అస్థిర పర్చేందుకు సరికొత్త పన్నాగాలు పన్నుతున్నారన్నారు. ఈమేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు పెట్టారు. "ఓట్ల దొంగతనం బయటపడిన నాటినుంచి మోదీ–షా సరికొత్త ట్రిక్కుల కోసం చూస్తున్నారు. నేడు తీసుకొస్తున్న తాజా బిల్లు రాష్ట్ర ప్రభుత్వాలను నేరుగా కూల్చే అవకాశం సీబీఐ, ఈడీకి అప్పజెబుతుంది. కోర్టు తీర్పు వచ్చాకే ఓ వ్యక్తి నేరగాడిగా నిర్ధరణ అవుతుంది. అప్పటివరకు వారు నిందితులు మాత్రమే. కేవలం ఆరోపణల ఆధారంగానే మీరు ముఖ్యమంత్రులు, మంత్రులను తొలగించలేరు. కేంద్ర ఏజెన్సీలతో మోదీ–షా అరెస్టు చేయించినా వారు నేరస్థులు కాబోరు" అని పేర్కొన్నారు. అదే పార్టీకి చెందిన లోక్‌సభ ఎంపీ మహువా మొయిత్రా ఎక్స్‌లో స్పందిస్తూ ఈ బిల్లు సమాఖ్య, న్యాయవ్యవస్థలను బైపాస్ చేసుకొని వెళుతోందన్నారు. "ప్రతిపక్షాల అనుమానాలు వాస్తవం అవుతున్నాయి. కేవలం 240 మంది ఎంపీలతోనే భాజపా రాజ్యాంగాన్ని మార్చేస్తోంది. కొత్త బిల్లు సమాఖ్య, న్యాయవ్యవస్థలను తప్పించుకొని వెళుతోంది. ఎన్నికైన ప్రతిపక్ష పార్టీల ముఖ్యమంత్రులను ఈడీ, సీబీఐతో కేంద్ర ప్రభుత్వం టార్గెట్ చేసుకోవచ్చు. వారిపై నేరం రుజువు కాకపోయినా.. పదవుల నుంచి తప్పించవచ్చు" అని మంగళవారం అర్ధరాత్రి చేసిన పోస్టులో పేర్కొన్నారు.



పార్టీ రాజ్యసభ నేత డెరెక్ ఒబ్రియాన్ కూడా ఈ బిల్లును వ్యతిరేకిస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టారు. పార్లమెంట్ వ్యవస్థను అపహాస్యం చేసేలా మోదీ సర్కారు ప్రయత్నాలు చేస్తోందన్నారు. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లును బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. తీవ్ర నేరారోపణకు గురై అరెస్టయినప్పుడు కేంద్ర మంత్రిని, రాష్ట్ర లేదా కేంద్రపాలిత ప్రాంత ముఖ్యమంత్రినిబీ రాష్ట్ర మంత్రిని పదవి నుంచి తొలగించేందుకు కొత్త బిల్లు అనుమతిస్తుందని వెల్లడించాయి. కనీసం అయిదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెల రోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను ఈ బిల్లులో చేర్చారు. వారంతట వారు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం పదవిని కోల్పోతారు.

## లోక్‌సభ ముందుకు కీలక బిల్లు..

# శశిథరూర్ కాంగ్రెస్ వ్యతిరేక బాణీ

**ఇంటర్నెట్‌డెస్క్:** గత కొంతకాలంగా కాంగ్రెస్ విధానాలతో విభేదిస్తున్నారు ఆ పార్టీ ఎంపీ శశిథరూర్ తాజాగా తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించేలా కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న సరికొత్త బిల్లుపై కూడా ఆయన పార్టీ అధిష్ఠానానికి భిన్నంగా వ్యాఖ్యలు చేశారు. ఈ బిల్లును ప్రతిపక్ష ఎంపీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. దీనిపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ మాట్లాడుతూ ఈ బిల్లు క్రూరమైనద న్నారు. అన్యాయంగా ముఖ్యమంత్రులను అరెస్టు చేస్తే పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమ న్నారు. అయితే, విపక్షాలు ఈ బిల్లును వ్యతిరేకించడాన్ని శశిథరూర్ తప్పుబట్టారు. 'ఇది ఇంగిత జ్ఞానానికి



సంబంధించిన విషయం. ఇందులో నాకు ఎలాంటి తప్పు కన్పించడం లేదు' అని ఓ వార్తా సంస్థతో పేర్కొన్నారు. ఈ బిల్లును మరింత అధ్యయనం చేసేందుకు సెలక్ట్ కమిటీకి పంపే అవకాశం ఉందని అధికార వర్గాలు పేర్కొన్నాయి. దీనిపై థరూర్ మాట్లాడుతూ.. అది ఎంతో మంచి విషయమన్నారు. అది మన ప్రజాస్వామ్యానికి ఎంతో మేలు చేస్తుందని తాను భావిస్తున్నట్లు తెలిపారు. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లు ప్రవేశపెట్టేందుకు కేంద్రం సిద్ధమైంది. కనీసం అయిదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెల రోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను ఈ బిల్లులో చేర్చారు. వారంతట వారు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం పదవిని కోల్పోతారు.

## ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ నామినేషన్ దాఖలు



**న్యూఢిల్లీ:** రాబోయే ఉపరాష్ట్రపతి ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల పర్వం మొదలయ్యింది. బుధవారం ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ తన నామినేషన్ దాఖలు చేశారు. రాజ్యసభ సెక్రటరీ జనరల్‌కు తన నామినేషన్ పత్రాలను అందించారు. ఈ నామినేషన్ పత్రాలపై ఎన్డీఏ నేతలంతా సీపీ రాధాకృష్ణన్‌కు మద్దతుగా సంతకాలు చేశారు. సీపీ రాధాకృష్ణన్ మద్దతుగా 20 సెట్ల నామినేషన్ పత్రాలు సమర్పించారు. దీనికి ముందు ఎన్నికల సందర్భంగా అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించేందుకు ఎన్డీఏ పక్ష నేతలు సమావేశమయ్యారు. కాగా ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు ప్రతిపక్షాలు మద్దతివ్వాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కోరారు. ఏకగ్రీవంగా ఆయనను ఎన్నుకునేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఉదయం ఎన్డీయే ఎంపీల సమావేశం జరగగా, ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌ను ప్రధాని స్వయంగా ఎంపీలకు పరిచయం చేశారు. అనంతరం ఆయనను సన్మానించారు.

# 1971 నుంచి అదే దుర్మార్గపు ధోరణి

భారత్ ఐక్యరాజ్యసమితి భద్రతామండలి వేదికగా దాయాది పాకిస్థాన్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. మహిళలపై లైంగిక హింస విషయంలో పాకిస్థాన్ సిగ్గుమాలిన రికార్డును కలిగి ఉందని, అలాంటి దేశం మానవ హక్కుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఘాటుగా విమర్శించింది. ఇరుదేశాల నడుమ సంఘర్షణ ప్రాంతాల్లో లైంగిక హింస బాధితులకు సహాయంపై జరిగిన చర్చలో





పాకిస్థాన్ ప్రతినిధి అసిమ్ ఇఫ్తికార్ అహ్మద్ అనవసరంగా కశ్మీర్ అంశాన్ని లేవనెత్తడంతో భారత్ ధీటుగా బదులిచ్చింది. భారత శాశ్వత ప్రతినిధి బృందం తరపున ఎల్డోస్ మాథ్యూ పున్నూస్ మాట్లాడుతూ.. 1971 బంగ్లాదేశ్ విమోచన యుద్ధ సమయంలో పాకిస్థాన్ సైన్యం మహిళలపై జరిపిన అఘాయిత్యాలను గుర్తుచేశారు. '1971లో తూర్పు పాకిస్థాన్‌లో పాక్ సైన్యం మహిళలపై జరిపిన ఘోరమైన లైంగిక నేరాలు చరిత్రలో ఒక సిగ్గుచేటు అయిన రికార్డు. దాదాపు నాలుగు లక్షల మంది మహిళలు వారి అరాచకాలకు బలయ్యారు' అని అన్నారు.

ఆనాటి దుర్మార్గపు ధోరణి నేటికీ పాకిస్థాన్‌లో శిక్షార్హమైన రీతిలో నిరాటంకంగా కొనసాగుతోందని ఎల్డోస్ ఆరోపించారు. ఇలాంటి నేరాలకు పాల్పడుతున్న వారే నేడు న్యాయం గురించి మాట్లాడటం ఆశ్చర్యంగా ఉందన్నారు. వారి ద్వంద్వ నీతి, కపటత్వం స్పష్టంగా కనిపిస్తున్నాయని పున్నూస్ ఎద్దేవా చేశారు. పాకిస్థాన్‌లో మైనారిటీ వర్గాలకు చెందిన మహిళలు, బాలికలపై కిడ్నాప్‌లు, బలవంతపు మత మార్పిడులు, లైంగిక హింస, గృహ హింస వంటివి నిరంతరం జరుగుతున్నాయని గుర్తుచేశారు. ఈ విషయాలను ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల సంఘం నివేదికలే ధ్రువీకరిస్తున్నాయని ఎల్డోస్ చెప్పారు. బలూచిస్థాన్‌లో మహిళల హక్కుల కోసం జరుగుతున్న పోరాటంలో భాగంగా 'ఔరత్ మార్చ్'లో పాల్గొన్న వారిని సైతం బలవంతంగా మాయం చేయడం, చిత్రహింసలకు గురిచేయడం వంటి ఘటనలను ఐరాస నివేదికలు ప్రస్తావించాయని ఎల్డోస్ పున్నూస్ సభ దృష్టికి తెచ్చారు. మానవ హక్కులపై కబుర్లు చెప్పే పాకిస్థాన్ ముందుగా ఆ దేశంలో మహిళలు, మైనారిటీల భద్రతపై దృష్టి పెట్టాలని హితవు పలికారు.

# భారత్ విషయంలో అమెరికా తీరు అన్యాయం: రష్యా

**ఇంటర్నెట్‌డెస్క్:** తమ దేశం నుంచి చమురు కొనుగోలు అంశంలో భారత్‌పై అమెరికా వైఖరి అన్యాయంగా ఉందని రష్యా ఆరోపించింది. ఈమేరకు ఆ దేశ దౌత్యవేత్త రోమన్ బబుష్కిన్ పేర్కొన్నారు. భారత్–రష్యా మధ్య ఇంధన సహకారం భవిష్యత్తులోను కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ప్రస్తుతం న్యూదిల్లీ సవాళ్లతో కూడిన పరిస్థితిని ఎదుర్కొంటోందన్నారు. భారత్‌తో సంబంధాలపై పూర్తి విశ్వాసం ఉందని పేర్కొన్నారు. అమెరికా ఆర్థికవ్యవస్థలను ఆ యుధంలా వాడుతోందని విమర్శించారు. వాస్తవానికి మిత్రుల ం ఎప్పుడూ ఆంక్షలు విధించరని వాషింగ్టన్‌ను దెప్పిపొడిచారు. రష్యా భవిష్యత్తులోను భారత్ అలాంటి చర్యలు తీసుకోదన్నారు. భారత్‌కు ఎటువంటి ఇబ్బందిలేకుండా చమురు సరఫరా చేసేందుకు మాస్కో ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటుచేసిందన్నారు. ప్రస్తుతం సగటున 5 శాతం డిస్కౌంట్‌తో భారత్ అవసరాల్లో 40శాతం సరఫరా చేస్తున్నామన్నారు. అమెరికా మార్కెట్లకు ఎగుమతి చేసేందుకు భారత్ ఇబ్బంది పడుతుంటే.. రష్యా మార్కెట్లు స్వాగతం పలుకుతాయని చెప్పారు. భారత్ ఎదుర్కొంటున్న సవాళ్ల పరిష్కారంలో అండగా ఉండటానికి తమ దేశం కట్టుబడి ఉందని రోమన్ వెల్లడించారు. చిన్న, మాడ్యులర్ అణు రియాక్టర్లపై చర్చలు పురోగతిలో ఉన్నట్లు చెప్పారు. భారత్‌లో ఉత్పత్తులు చేయడానికి న్యూదిల్లీకి సరైన భాగస్వామి రష్యానే అని పేర్కొన్నారు. గతంలో బ్రహ్మోస్ క్షిపణుల తయారీని గుర్తుచేశారు. శక్తిమంతమైన జెట్ ఇంజిన్ల తయారీపైనా పనిచేస్తున్నట్లు చెప్పారు. భారత్ తమకు చాలా ముఖ్యమైన దేశమని.. అందుకే అధ్యక్షుడు పుతిన్ స్వల్ప వ్యవధిలోనే రెండుసార్లు ప్రధాని మోదీతో మాట్లాడారన్నారు. సమస్యల పరిష్కారంపై బీజింగ్–న్యూదిల్లీ కలిసి పని చేయడాన్ని స్వాగతించారు. చైనా మంత్రి వాంగ్‌యీ పర్యటన విజయవం తమైందన్నారు. ఇక రష్యాను శిక్షించేందుకు ఆంక్షలు విధించినవారే ఇప్పుడు ఆ ఫలితాలను అనుభవిస్తున్నారని రోమన్ చెప్పారు.

## లోక్‌సభ ముందుకు ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు



**దిల్లీ:** ఆన్‌లైన్ గేమింగ్ నిర్వహణను నేరంగా పరిగణించే కీలక బిల్లును కేంద్రం తీసుకొచ్చింది. కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్విని వైష్ణవ్.. ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు–2025ను లోక్‌సభలో బుధవారం ప్రవేశపెట్టారు. విపక్షాల ఆందోళన నడుమ ఈ బిల్లును ప్రవేశపెట్టగా.. కాసేపటికే సభ మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా పడింది. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ ఆగడాలు ఇటీవల కాలంలో మరీ పెరిగిపోయిన నేపథ్యంలో కేంద్రం ఈ బిల్లును ప్రవేశపెట్టింది. ఆన్‌లైన్ గేమ్స్, ఈ–స్పోర్ట్స్ మధ్య విభజన చూపించేలా బిల్లును రూపొందించారు. నిబంధనల్ని ఉల్లంఘించి ఆన్‌లైన్ గేమ్స్ అందిస్తున్న వారికి మూడేళ్ల వరకు జైలుశిక్ష, లేదా రూ.కోటి వరకు జరిమానా, లేదా ఆ రెండూ విధించాలని ప్రతిపాదించారు. సంబంధిత అడ్వర్టయిజ్‌మెంట్లలో భాగం పంచుకున్నవారికి గరిష్ఠంగా రెండేళ్ల జైలుశిక్ష, రూ.50 లక్షల వరకు జరిమానా విధిస్తారు. వీటి ఆర్థిక లావాదేవీల్లో ప్రమేయం ఉన్నవారికీ గరిష్ఠంగా మూడేళ్ల శిక్ష, రూ.కోటి వరకు జరిమానా వేస్తారు. ఆన్‌లైన్ మనీ గేమ్స్ ఆడేవారిని నేరస్థులుగా కాకుండా.. బాధితులుగా ఈ బిల్లులో పేర్కొన్నారు. మరోవైపు ఈ బిల్లు కారణంగా తమ రంగానికి తీవ్ర నష్టం కలుగుతుందని ఆల్ ఇండియా గేమింగ్ ఫెడరేషన్ కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు లేఖ రాసింది. గేమింగ్‌పై నిషేధం విధించే కంటే.. నియంత్రణ ఉంచాలని సూచించింది.

## 'నేను అరెస్టయితే పదవికి రాజీనామా చేశా'



న్యూఢిల్లీ: పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా లోక్‌సభలో కీలక పరిణామం చోటు చేసుకుంది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా లోక్‌సభలో 130వ రాజ్యాంగ సవరణ బిల్లు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వాల సవరణ బిల్లు, జమ్మూ కాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ సవరణ ఈ మూడు కీలక బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం, ఆ బిల్లులను జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాల ఆందోళనలతో లోక్‌సభ అట్టుడికి పోయింది. 30 రోజుల పాటు జైలు శిక్షను అనుభవించిన నేతల పదవులు రద్దయ్యేలా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రవేశపెట్టిన బిల్లుపై ప్రతిపక్షాలు వ్యతిరేకించాయి. ఈ బిల్లుతో రాజకీయ దుర్వినియోగం జరిగే ప్రమాదం ఉందంటూ బిల్లు ప్రతుల్ని చించివేస్తూ ప్రతిపక్ష ఎంపీలు ఆందోళన చేశారు. దీంతో స్పీకర్ సభను మధ్యాహ్నం 3గంటల వరకు వాయిదా వేశారు. వాయిదాకి ముందు తీవ్రమైన క్రిమినల్ కేసుల్లో అరెస్టయి జైలుకు వెళ్లే ప్రజాప్రతినిధుల పదవులకు చెక్ పెట్టేలా హోంమంత్రి అమిత్‌షా బిల్లును ప్రవేశ పెట్టారు. ఆ సమయంలో ప్రతిపక్ష ఎంపీలు బిల్లు ప్రతుల్ని చించి అమిత్‌షాపై విసిరేశారు. ఈ బిల్లు దేశ సమాఖ్య విధానానికి పూర్తి విరుద్ధం అంటూ నినాదాలు చేశారు. గుజరాత్ హోంమంత్రిగా ఉన్నప్పుడు అమిత్‌షా అరెస్ట్ అయ్యారంటూ ప్రతిపక్ష ఎంపీలు చేసిన ఆరోపణల్ని అమిత్‌షా ఖండించారు. 'అవును ..నన్ను తప్పుడు ఆరోపణలతో అరెస్ట్ చేశారు. నేను అరెస్ట్ అయినప్పుడు చేసినా నైతికంగా పదవికి రాజీనామా చేశాను' అంటూ ప్రతిపక్ష ఎంపీలను అమిత్‌షా వారించారు.

## ఎయిత్ స్టూడెంట్ చేతిలో టెన్త్ విద్యార్థి హతం..

## ప్రజాగ్రహంతో స్కూలు ధ్వంసం



గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో దారుణం చోటుచేసుకుంది. ఏదో వివాదంలో ఎనిమిదో తరగతి.. విద్యార్థి పదో తరగతి విద్యార్థిని కత్తితో పొడవగా, బాధిత విద్యార్థి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. విషయం బయటకు పొక్కినంతనే ప్రజాగ్రహం పెల్లుబికి పెద్ద ఎత్తున ఆందోళనలు చెలరేగాయి. ఆగ్రహంతో రగిలిపోతూ కొందరు ఆందోళనకారులు పాఠశాలను ధ్వంసం చేశారు. మణినగర్ ఈస్ట్‌లోని సెవెంత్ డే అడ్వాంటేజ్ చర్చి స్కూల్‌లో ఎనిమిదవ తరగతి విద్యార్థి 10వ తరగతి విద్యార్థిని కత్తితో పొడిచాడు. చికిత్స పొందుతున్న సమయంలో ఆ విద్యార్థి మరణించాడు. అనంతరం బాధిత కుటుంబంతో పాటు సింధీ వర్గానికి చెందినవారంతా ఆందోళనకు దిగారు. పాఠశాల ప్రాంగణంలోకి ప్రవేశించిన నిరసనకారులు పాఠశాల సిబ్బందిపై దాడి చేశారు. సమీపంలో పార్క్ చేసిన పాఠశాల బస్సులు, కార్లు, ద్విచక్ర వాహనాలను ధ్వంసం చేశారు. ఈ దాడులతో పాఠశాల ఆస్తులకు భారీ నష్టం వాటిల్లింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆందోళనకారులు పోలీసు వాహనంపై కూడా దాడి చేశారు. పాఠశాల వెలుపల రోడ్డును దిగ్బంధించారు. మణినగర్ ఎమ్మెల్యే, డీపీపీ బల్దేవ్ దేశాయ్, ఏసీపీ పరిస్థితిని చక్కదిద్దడాని ప్రయత్నించారు. బజరంగ్ దళ్, బీహెచ్‌పీ, అఖిల భారత విద్యార్థి పరిషత్ సభ్యులు 'జై శ్రీ రామ్' నినాదాలు చేస్తూ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు. చివరికి పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి పోలీసులు లాఠీచార్జి చేయాల్సి వచ్చింది.

## దిల్లీ సీఎం రేఖా గుప్తాపై దాడి..!

ఇంటర్నెట్ డెస్క్: దిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై దాడి జరిగింది. సివిల్ లైన్స్‌లోని అధికారిక నివాసంలో 'జన్ సున్‌వాయ్' నిర్వహిస్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు భాజపా వర్గాలు వెల్లడించాయి. 35 ఏళ్ల వయసున్న ఓ వ్యక్తి ఈ దాడికి పాల్పడినట్లు తెలిపాయి. తొలుత అతడు కొన్ని పేపర్లను సీఎంకు అందించిన తర్వాత ఈ దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఈ ఘటనను భాజపా దిల్లీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ్ ఖండించారు. పోలీసులు దీనిపై దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.

అసలేం జరిగిందంటే..!

ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు దిల్లీ సీఎం రేఖా గుప్తా తన అధికారిక నివాసంలో ప్రతివారం 'జన్ సున్‌వాయ్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఫిర్యాదు చేసేందుకు వచ్చిన ఓ యువకుడు కొన్ని పేపర్లను ముఖ్యమంత్రికి అందించాడు. అంతలోనే గట్టిగా అరుస్తూ సీఎంపై దాడి చేశాడు. దీంతో వెంటనే అప్రమత్తమైన వ్యక్తిగత భద్రతా సిబ్బంది నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అతడిని రాజ్‌కోట్‌కు చెందిన వ్యక్తిగా గుర్తించినట్లు సమాచారం. ఊహించని పరిణామంతో ముఖ్యమంత్రి షాక్‌కు గురైనట్లు తెలుస్తోంది. ఆమెను వెంటనే వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి తరలించినట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రిపై దాడిని రాజకీయ పక్షాలు ఖండించాయి. దిల్లీ మంత్రి మంజీందర్ సింగ్ సిర్సా మాట్లాడుతూ.. దిల్లీ ప్రజల కోసం తీవ్రంగా శ్రమిస్తోన్న ముఖ్యమంత్రిపై దాడి చేయడం దారుణమన్నారు. ఇది ప్రత్యర్థుల కుట్ర కావచ్చని అనుమానం వ్యక్తంచేశారు. దీనిలో ఏదైనా రాజకీయ పార్టీ ఉందా? అన్న కోణంలోనూ దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉందన్నారు. దిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత ఆతిశీ కూడా ఈ ఘటనను ఖండించారు. ప్రజాస్వామ్యంలో హింసకు చోటు లేదన్నారు. నిందితులపై దిల్లీ పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి క్షేమంగా ఉన్నారని భావిస్తున్నామన్నారు.

# దేశ యువతకు స్ఫూర్తి రాజీవ్ గాంధీ

-మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ నగరం సింగపూర్, టోక్యోతో పోటీ పడుతోంది. మన వద్ద అన్ని ఉన్నప్పుడు చిత్తశుద్ధితో పనిచేయడం కావాలి. అమెరికాలో మన ఐటీ నిపుణులు పని చేయడం ఆపేస్తే స్తంభించిపోతుంది. రాష్ట్రంలో శాంతి భద్రతలతో కూడిన ఉద్యోగ భద్రత ఇచ్చాం. రాబోయే పదేళ్లలో వన్ బిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దుతాం. ఇప్పుడు మూసీ ప్రక్షాళన ఎందుకు అడ్డుకుంటున్నారు. మూసీ మురికిలో బతకాలని పేదలు ఎందుకు అనుకుంటారు? తెలంగాణ రైజింగ్ 2047తో అభివృద్ధి చేసుకుందాం. మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన జరగాలి. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సరైన సౌకర్యాలు లేవు. అన్ని సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మించాలని ప్రభుత్వం సంకల్పిస్తుంది. హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకొనే వారికి ప్రజలే అడ్డుకట్ట వేయాలి. మూసీ ప్రక్షాళన, ఫ్యూచర్ సిటీ నిర్మాణం కొంతమందికి ఇష్టం లేదు. తెలంగాణ సమగ్ర అభివృద్ధికి 2047 ప్రణాళికను సిద్ధం చేస్తున్నాం. హైదరాబాద్ పాత బస్తీ.. ఓల్డ్ సిటీ కాదు. ఒరిజినల్ సిటీ. మూసీ ప్రక్షాళనతో ఓల్డ్ సిటీకి పూర్వ వైభవాన్ని తీసుకొస్తాం. అన్ని సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు



నిర్మించబోతున్నాం. ప్రభుత్వానికి రూపాయి ఖర్చు లేకుండా కార్యాలయాలు నిర్మిస్తున్నాం. నగర అభివృద్ధి అడ్డుకునే వారు మనకు శత్రువే" అని రేవంత్ వ్యాఖ్యానించారు.

### దేశ యువతకు స్ఫూర్తి రాజీవ్ గాంధీ

రాజీవ్ గాంధీ దేశ యువతకు స్ఫూర్తి అని కొనియాడారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. దేశ సమగ్రతను కాపాడేందుకు రాజీవ్ గాంధీ అమరుడు అయ్యారని రేవంత్ చెప్పుకొచ్చారు. రాజీవ్ గాంధీ స్ఫూర్తితో తెలంగాణలో పరిపాలన కొనసాగిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. నేడు దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి. ఈ సందర్భంగా తెలంగాణ సెక్రటేరియట్ వద్ద రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ముఖ్యమంత్రి రేవంత్, కాంగ్రెస్ నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'దేశ సమగ్రతను కాపాడేందుకు రాజీవ్ గాంధీ అమరుడయ్యారు. దేశానికి సాంకేతిక నైపుణ్యాన్ని కృషి చేసిన పునాదులు వేసిన నేత రాజీవ్ గాంధీ. యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం రాజీవ్ గాంధీ కల్పించారు. రాహుల్ గాంధీ దేశానికి ప్రధాని అవ్వగానే 21ఏళ్లకే ఎమ్మెల్యేగా పోటీ చేసే విధంగా అసెంబ్లీలో బిల్లు పెడతాం. దేశ కలలు సహకారం కావాలంటే రాహుల్ గాంధీ ప్రధాని అవ్వాల్సిందే. స్థానిక సంస్థల్లో చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించిన నేత రాజీవ్ గాంధీ. సిలికాన్ వ్యాలీని ఈరోజు మహిళలలు నడుపుతున్నారు అంటే రాజీవ్ ఘనతే. నేటి యువతకు ఆయన స్ఫూర్తి ప్రదాత. రాజీవ్ స్ఫూర్తితో తెలంగాణలో పరిపాలన కొనసాగిస్తున్నాం. ఎస్సీ ఉప కులాల వర్గీకరణకు మన ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. అలాగే, మూసీ ప్రక్షాళనను మన ప్రభుత్వం చేయబోతోంది అని చెప్పుకొచ్చారు.

# ప్లానింగ్ లేదు.. సమీక్ష లేదు..

పోలీసులను పెట్టి ఎరువులు పంచే దుస్థితి ఎన్నడూ లేదని.. మరి ఈ పరిస్థితి రాష్ట్రంలో ఎందుకు వచ్చింది? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో రాష్ట్రంలోని రైతన్నలు ఆలోచించాలని కోరుతున్నానన్నారు. హైదరాబాద్ నందినగర్‌లోని నివాసం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'గత రెండునెలలుగా తెలంగాణలో ఊరు, ఏ పల్లె చూసినా తండోపతండాలుగా రైతులు, వారి కుటుంబ సభ్యులు ఎక్కడికక్కడ అవస్థలు పడుతున్న పరిస్థితి, దయనీయమైన పరిస్థితి దేశం, రాష్ట్రం మొత్తం చూస్తున్నది. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చిల్ల రాజకీయాలు చేయడం తెలుసు. బురదజల్లడం తెలుసు. కానీ, పనికివచ్చే ఒక్క పని చేతకాదని స్పష్టంగా తేలిపోయింది. చాతకాని కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన వల్ల రైతులు ఒక బస్తా ఎరువు దొరక్క ఆగమాగమవుతున్న పరిస్థితి రాష్ట్రంలో కనిపిస్తున్నది. చివరికి పంట అమ్ముకోవాలి.. పంట కొనాలే ప్రభుత్వం అంటే రైతులు అధికారుల కాళ్లపై పడే దుస్థితి ఉంది. నేడు ఎరువుల బస్తాల కోసం కూడా ఎక్కడికక్కడ రైతులు కాళ్లావేళ్లపడి అధికారులను బతిమిలాడుకునే పరిస్థితి కనిపిస్తున్నది. అధికారుల కాళ్లు పట్టుకునే దౌర్భాగ్యమైన పరిస్థితి కనిపిస్తున్నది' అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

### ఎన్నడూ కాంగ్రెస్‌ది సానుకూలమైన చరిత్ర కాదు..

'ఏ చరిత్ర చూసిన ఏం ఉన్నది గర్వకారణం అన్నట్లుగా.. కాంగ్రెస్ చరిత్ర ఎన్నడూ కూడా రైతుల విషయంలో సానుకూలమైన చరిత్ర కాదు. రైతులకు మేలు చేసే చరిత్ర కాదు. ఇవాళ మళ్లీ ఒకసారి ఆనాటి రోజులు తెస్తామని హామీ ఇచ్చిందో కాంగ్రెస్ పార్టీ.. దానికి అనుగుణంగానే.. ఆనాడు అర్ధరాత్రి బాయికాడ పండుకునే దుస్థితి ఉండెనో.. ఇవాళ మరోసారి చివరి మహిళా రైతు ఎరువుల దుకాణం వద్ద పడుకునే దుస్థితి కూడా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పతనం మూలాన కనిపిస్తున్నది. కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వంలో ఆరు నెలల ముందే బఫర్ స్టాక్ తెప్పించి ఎక్కడికక్కడ గోదాములను సీజన్ మొదలుకాక ముందే నింపి పెట్టేది. భారత్‌లో ఎక్కడ యూరియా దొరికినా అక్కడి నుంచి తెప్పించి.. రైతుల కడుపులో చల్లకదలకుండా కూర్చునే విధంగా.. ఇంటికే ఎరువుల బస్తాలు పంపిన పరిస్థితిని కేసీఆర్ పాలనలో చూశాం. 4లక్షల మెట్రిక్ టన్నుల గోదాముల సామర్థ్యం ఉన్నది మేం బాధ్యతలు చేపట్టిననాడు. రైతులకు మేలు జరగాలని 24లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యానికి సంవత్సరం, సంవత్సరన్నర లోపే తీసుకెళ్లిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిది' అని గుర్తు చేశారు.

### ప్లానింగ్ లేదు.. సమీక్ష లేదు..

'గోదాములు ఉన్నా, రైతువేదికలున్నా, కష్టపడే రైతులు ఉన్నా.. కేసీఆర్ కష్టపడి చేయించిన మిషన్ కాకతీయ చెరువులు, అద్భుతంగా కట్టిన కాళేశ్వరంతో సహా ప్రాజెక్టులు కళకళలాడుతున్నా.. కానీ, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం వానాకాలం సీజన్ మొదలైనా దున్నపోతుపై వానపడ్డట్లుగా ఉన్నది. కనీసం ప్లానింగ్ లేదు. సమీక్ష లేదు, సన్నద్ధ లేదు. ఎక్కడ ఆలోచన, ప్రణాళిక లేదు. ప్రణాళిక, అనుభవ రాహిత్యం, పరిపాలన చేతగానితనం, ఇతర అంశాలపై దృష్టిపెట్టడం వల్ల ఇవాళ రాష్ట్రంలో రైతులు అవస్థలు పడుతున్నరు. ఒక్కటంటే ఒక్కరోజు ముఖ్యమంత్రి వ్యవసాయంపై, ఎరువులపై సమీక్ష చేయలేదు. కేంద్ర ప్రభుత్వాన్ని కలిసి విజ్ఞప్తి చేసింది లేదు. పేరుకు రాహుల్ గాంధీనికి కలిసేందుకు వెళ్లి.. ఏదో కాగితం ఇచ్చి రావడం కాదు. సీనియస్‌గా, సిన్సియర్‌గా ఇక్కడ ఏ పరిస్థితి ఉంది? ఎట్లా వ్యవసాయ విస్తరణ కేసీఆర్ హయాంలో జరిగింది? దానికి అనుగుణంగా ఎంత ఎరువు కావాలనే ఇండెంట్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి వెళ్లలేదు. ముందస్తు ప్రణాళిక తయారు చేయలేదు. దాని ఫలితంగానే రాష్ట్రంలో ఎరువుల కొరత కనిపిస్తుంది. కేసీఆర్ ఉన్న పదేళ్లు ఎన్నడూ లైన్లు లేవు. ఎరువుల కోసం కొట్లాడుకునే పరిస్థితి లేదు. పోలీసులను పెట్టి ఎరువులు పంచే దుస్థితి ఎన్నడూ లేదు. మరి ఈ పరిస్థితి రాష్ట్రంలో ఎందుకు వచ్చింది? కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో రాష్ట్రంలోని రైతన్నలు ఆలోచించాలి' అని కేటీఆర్ కోరారు.

### మూడు ఎరువుల బస్తాలు తీసుకుంటే రైతుపై నాన్ బెయిలబుల్ కేసు..

రేవంత్ ప్రభుత్వంపై మండిపడ్డ కేటీఆర్

మూడు ఎరువుల బస్తాలు తీసుకుంటే రైతును జైలుకు పంపిన దుర్మార్గమైన ప్రభుత్వం రేవంత్ ప్రభుత్వమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు మండిపడ్డారు. హైదరాబాద్ నందినగర్‌లోని నివాసం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఇవాళ రాష్ట్రంలో పోలీసులు రెండే పనులు చేస్తున్నారు ఒకటి బీఆర్ఎస్ నేతలపై ఎట్ల కేసులు పెట్టాలి. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినా చిన్నచిన్న పిల్లలను కూడా భయపెట్టాలనేది ఒకటి. రెండోది ఎరువుల బస్తాల వద్ద కాపలా కాస్తున్నారు. ఎక్కడ రైతులు తిరగబడి అధికారులను తంతారేమోనని ఎక్కడికక్కడ పోలీసుల పహారా పెట్టి.. ఎరువుల దుకాణాల వద్ద ఎరువులు పంచే దుస్థితిలో ప్రభుత్వం ఉన్నది. వాస్తవం ఏంటంటే.. రాష్ట్ర వ్యవసాయశాఖ గానీ, మార్కెటింగ్‌శాఖ, మార్క్‌ఫెడ్ గానీ, రవాణాశాఖ, జిల్లా యంత్రాంగం మధ్య సమన్వయ లోపం కనిపిస్తుంది' అన్నారు.

నాయకుడికే వ్యవాసయంపై అవగాహన లేదు

'నడిపించే నాయకుడి వ్యవసాయంపై లేదు. పరిపాలనపై అంతకన్నా అవగాహన లేదు కాబట్టి వచ్చిన యూరియా పంచే పరిస్థితి కనిపించడం లేదు. ఇంకా దారుణం ఏంటంటే.. ఒకవైపు చాంతాడంత లైన్లు ఏ ఊరికి పోయినా కనిపిస్తుంటే.. వేలాది మంది రైతులు వర్షాల్లో లైన్లలో తండ్లాడుతుంటే.. ముఖ్యమంత్రి మాత్రం రాష్ట్రంలో ఎరువుల కొరత లేదు.. ఇదంతా కృత్రిమ కొరత.. సోషల్ మీడియా సృష్టి అంటూ పనికిమాలిన డైలాగ్‌లతో టైంపాస్ చేస్తున్నరు తన జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లో కూర్చొని. క్షేత్రస్థాయిలో కూర్చొని, ఊర్లలోని తిరిగి, రైతులను కలిస్తే తెలుస్తుంది. దమ్ముంటే సీఎం, మంత్రి అయినా రైతుల వద్దకు వెళ్తే వారి పరిస్థితి, బాధేంటో తెలుస్తుంది. బీఆర్ఎస్ పార్టీ నాయకత్వాన్ని అభినందిస్తున్నాను. చాలాచోట్ల ఇవాళ క్షేత్రస్థాయిలో రైతులకు అండగా నిలుబడుతున్నారు' అన్నారు.

### సిగ్గులేని మాటలు మాట్లాడుతుంది..

'పార్టీ పిలుపు ఇవ్వకపోయినా, ఎక్కడికక్కడ స్వచ్ఛందంగా రైతులకు అండగా నిలబడ్డ బీఆర్ఎస్ నాయకత్వాన్ని అభినందిస్తున్నాను. ఊరూరా రైతులు ఆధార్ కార్డులు, వాటిపై రాళ్లు, క్యూలైన్లలో చెప్పుపెట్టి రాష్ట్ర ప్రభుత్వానికి సిగ్గువచ్చే విధంగా మీడియా ఆ దృష్యాలను ప్రసారం చేస్తుంటే.. అవి కనిపించనట్లు.. రైతుల ఆక్రందనలు వినబడనట్లుగా సిగ్గులేని మాటలు మాట్లాడుతుంది. మొన్నటి వరకు విత్తనాల కొరత, సాగునీటి సంక్షోభం.. కరెంటు కోతలు మరొకవైపు.. కొనుగోళ్ల లేమి మరొకవైపు.. ప్రస్తుతం ఎరువుల కొరత. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వాకం వల్ల రైతుల నిర్వాకం వల్ల రైతుల్లో ఇవాళ ఆగ్రహావేశాలు కట్టలు తెంచుకుంటున్నాయి. ప్రభుత్వాన్ని తిట్టని రైతు లేదు. ఒక ఎకరానికి ఒక ఆధార్ కార్డుపై ఒకే బస్తా అని చెబుతుంటే ఇవాళ అవస్థలు పడుతున్నరు' అని తెలిపారు.

రైతుపై నాన్ బెయిలబుల్ కేసు పెట్టారు..

'పరకాల దగ్గర నల్లబెల్లి అనే ఊరిలో ఒక రైతు తన భార్య, కొడుకుపై ఆధార్ కార్డులు కూడా తీసుకొని మూడు బస్తాలు తీసుకుంటే.. నాన్ బెయిలబుల్ కేసు పెట్టారు. వాళ్ల కుటుంబ సభ్యుల పేరుతో తీసుకుంటే జైలుకు పంపిన దుర్మార్గమైన ప్రభుత్వం రేవంత్ ప్రభుత్వం. ఇంత జరుగుతున్నా రేవంత్ పత్తా లేదు. కనీసం ఈ అంశంపై మాట్లాడడం లేదు. ఎక్కడికి వెళ్లిండో.. ఏం చేస్తున్నడో.. ఆయన ప్రభుత్వం ఏం చేస్తున్నదో చెప్పాలని కోరుతున్నా. 24గంటలు బురద రాజకీయాలు తప్ప.. రైతులకు పనికి వచ్చే ఒక్క పని చేయడం లేదనేది వాస్తవం. ఇంకో అనుమానం మాకుంది. కాంగ్రెస్ నాయకులు చానా మంది చాలాచోట్ల బ్లాక్ మార్కెటింగ్ చేస్తున్నారనే అనుమానాలున్నాయి. లేకపోతే ఇంత కొరత రాదు. పదేళ్లలో కేసీఆర్ హయాంలో రైతుల అవస్థలు లేవు. కాంగ్రెస్ రాగానే ఎందుకు ఆకస్మికంగా సమస్య వచ్చింది? బఫర్ స్టాక్‌లు పెట్టుకునే విధానం, నైపుణ్యం అధికారులకు ఉంది' అని పేర్కొన్నారు.

# మిస్ ఫైర్ అవుతున్న మర్వాడి గో బ్యాక్

హైదరాబాద్ : ఒకప్పుడు ఉద్యమాలు ప్రజల చైతన్యంతో జరిగేవి. ప్రజలు మూకుమ్మడిగా వీధుల్లోకి వచ్చేవారు. నినాదాలు చేసే వారు. నిరసనలు చేపట్టేవారు. తమ సమస్యను పరిష్కరించుకునేవారు. ఇలాంటి ఉద్యమాలే ప్రపంచ చరిత్ర గతిని.. భారతదేశ గతిని మార్చేశాయి. నేటి కాలంలో ఉద్యమాలు మొత్తం సోషల్ మీడియా ద్వారా జరుగుతున్నాయి. అంతటి అమెరికాలో కూడా ఇటీవల కాలంలో ట్రంప్ వ్యతిరేక ఉద్యమాలు సోషల్ మీడియా వేదిక ద్వారానే పుట్టడం విశేషం. ఇవి మాత్రమే కాదు చాలా ఉద్యమాలు సోషల్ మీడియా వేదికగానే జరుగుతున్నాయి.. ఈ ఉద్యమాలు సహించని వారు టూల్ కిట్ అంటూ ఏవేవో వ్యాఖ్యలు చేస్తున్నప్పటికీ.. ఉద్యమాలు చేసే వారు ఏమాత్రం ఆగడం లేదు. పైగా రకరకాల రూపాలలో ఉద్యమాలు చేస్తూ సంచలనం సృష్టిస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణలో మార్వాడి గో బ్యాక్ అనే ఉద్యమం జరుగుతోంది. ఏకంగా అమనగల్లు అనే ప్రాంతంలో బంద్ కు పిలుపు కూడా జరిగింది. ప్రభుత్వం వెంటనే అప్రమత్తం కావడంతో ఈ బంద్ ఆగిపోయింది. ఈ నేపథ్యంలో ఈ సమస్య మూలాలను ఒకసారి పరిశీలిస్తే.. నేటికీ గ్రామాల్లో కోమట్లు, స్వర్ణకారులు, ఇతర కులవృత్తుల వారు వారి వారి వ్యాపారాలు చేస్తున్నారు. మన తెలంగాణలోకి మార్వాడీలు ఎప్పటినుంచో వచ్చి ఇక్కడ



వ్యాపారం చేస్తున్నారు. మొదటి నుంచి కూడా స్థానికుల వ్యాపారాలలో మార్వాడీలు వేలు పెట్టకూడదని నిబంధన ఉన్నది. అయితే అమనగల్లు ప్రాంతంలో మార్వాడీలు ఈ నిబంధన అతిక్రమించారు. దీంతో స్థానిక వ్యాపారులలో ఆగ్రహం కలిగింది.. దీంతో వారు మార్వాడీలకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేయడం మొదలుపెట్టారు. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ.. ఇందులోకి కొన్ని శక్తులు ప్రవేశించాయి. అది కాస్త రాజకీయ రంగు పులుముకుంది. ఇది కాస్త తెలంగాణలో అశాంతిని, అభద్రతను కలగజేస్తుందని ఇంటలిజెన్స్ ద్వారా గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం వెంటనే అప్రమత్తమైంది. అమనగల్లు ప్రాంతంలో ఉన్న స్థానిక వ్యాపారులు, మార్వాడీలతో సమావేశం నిర్వహించింది. ఇద్దరి మధ్య సయోధ్య కుదిరించింది. తద్వారా సమస్య పరిష్కారమైంది. ఈ సమస్య ఇక్కడితోనే ఆగి పోయేది కాదని.. ఇంకా చాలా దూరం వెళుతుందని విశ్లేషకులు అంటున్నారు. ప్రభుత్వం ఈ సమస్యను ముగిసిపోయింది అనుకోవద్దని.. దీని మూలాలను కనుగొని పరిష్కరించే బాధ్యత తీసుకోవాలని విశ్లేషకులు అంటున్నారు.. సమస్య ప్రస్తుతం తాత్కాలికంగా పరిష్కారం మాత్రమే అయిందని.. ఇంకా అనేక రకాల రూపాలలో ఈ సమస్య తెలంగాణ ప్రాంతాన్ని ప్రభావితం చేస్తుందని రాజకీయ విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## కాళేశ్వరం కమిషన్‌పై 21న తెలంగాణ హైకోర్టులో విచారణ

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాల్జేసే రాజకీయ వ్యూహంలో భాగంగా కమిషన్ నియామకం జరిగిందని, నిబంధనలకు విరుద్ధంగా కమిషన్ నివేదిక రూపొందించిందని పిటిషన్లలో పేర్కొన్నారు.

## మేడారం జాతర.. తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం


**వరంగల్:** మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతర నిర్వహణ కోసం తెలంగాణ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. గిరిజనుల ఆధ్యాత్మిక కుంభమేళా అనబడే ఈ మహోత్సవం విజయవంతంగా సాగేందుకు, మేడారంలో శాశ్వత నిర్మాణాలు, రహదారులు, తాగునీటి సదుపాయాలు, విద్యుత్, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం రూ.150 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వచ్చే ఏడాది జనవరిలో నిర్వహించబోయే మేడారం మహా జాతర ఎన్నడూ లేని రీతిలో వైభవోపేతంగా జరగనుందని అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా మంజూరు చేసిన నిధుల పట్ల గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అట్లూరు లక్ష్మణ్ కుమార్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లూ భట్టి విక్రమార్కకు మంత్రి సీతక్క కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. "ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం గిరిజనుల గౌరవానికి ప్రతీక. మేడారం మహా జాతర కోసం 150 కోట్ల రూపాయలు మంజూరు చేయడం, గిరిజనులపట్ల సీఎం రేవంత్‌రెడ్డి కట్టుబాటు, మద్దతుకు నిదర్శనం. ఈ సారి జాతర మరింత గొప్పగా, చారిత్రాత్మకంగా జరుగుతుంది" అని పేర్కొన్నారు.

## మద్యం దుకాణాల టెండర్లకు నోటిఫికేషన్..



-మొదటిపేజీ తరువాయి

రుసుమును ఏకంగా లక్ష రూపాయలు పెంచి రూ. 3 లక్షలు చేసింది. ఫిక్స్‌డ్ షాప్ టాక్స ఆధారంగా లాటరీ పద్ధతిలో వైన్ షాపులను కేటయించనున్నారు. దరఖాస్తు దాఖలులో ఎలాంటి పరిమితులు లేవు. ఒక వ్యక్తి ఎన్ని దరఖాస్తులైనా సమర్పించుకోవచ్చు. లైసెన్స్ కాల పరిమితిలో ఎలాంటి మార్పు లేదు. డిసెంబర్ 1, 2025 నుంచి నవంబర్ 30, 2027 వరకు మాత్రమే నిర్ణయించారు. ఇకసారి మద్యం షాపు కేటాయింపుల్లో 30 రిజర్వేషన్లకు కేటాయించారు. గౌడ్స్ సామాజిక వర్గానికి 15 శాతం, షెడ్యూల్ కులాల సామాజిక వర్గాలనికి 10 శాతం, షెడ్యూల్ తెగల సమాజిక వర్గానికి 5 శాతం వైన్స్ షాపులను కేటాయించనున్నారు. టెండర్ల ప్రక్రియల్లో పాల్గొనేందుకు భాగస్వామ్య సంస్థలకు, కంపెనీలకు సైతం అవకాశం కల్పించారు. ఈసారి లైసెన్స్ ఫీజులో ఎలాంటి మార్పులు చేయలేదు. ఎంపికైన లైసెన్స్‌దారులు 6 స్లాబుల ద్వారా లైసెన్స్ ఫీజు చెల్లుకునేందుకు వీలు కల్పించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఈసారి కూడా మద్యం దుకాణాల లైసెన్స్ జారీకి సిద్ధమవుతోంది రాష్ట్ర ప్రభుత్వం. తెలంగాణలో మద్యం వ్యాపారం లాభాల పంటగా భావిస్తుంటారు. అందుకే.. ఏటికేడు ఈ వ్యాపారం వైపు చొరవ చూపేవారి సంఖ్య పెరుగుతోంది. కాగా, వైన్స్ షాపు దరఖాస్తు ప్రక్రియకు సంబంధించిన తుది తేదీలను ప్రకటించాల్సి ఉంది.



## పావురం అరెస్ట్

**నిజామాబాద్ :** నిజామాబాద్ జిల్లాలోని బోధన్ మండలం భవానిపేట గ్రామంలో ఒక అనుమానాస్పద పావురం కలకలం సృష్టించింది. ఒక మైనర్ బాలుడు ఈ పావురాన్ని కనుగొన్నాడు. పావురం కాలికి ఒక కోడ్ రింగ్, రెక్కలపై కోడ్ లెటర్స్ ఉన్నాయి, ఇవి సాధారణ పావురాలకు భిన్నంగా ఉండటంతో గ్రామస్తులకు అనుమానం కలిగింది. పావురం గూఢచారి కార్యకలాపాలకు సంబంధించినది కావచ్చని అనుమానించిన గ్రామస్తులు వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. బోధన్ పోలీసులు పావురాన్ని అదుపులోకి తీసుకుని దర్యాప్తు ప్రారంభించారు. పావురంపై ఉన్న కోడ్ రింగ్, లెటర్స్ గురించి తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. పావురం రెక్కలపై కోడ్ లెటర్స్ మరియు కాలికి ఉన్న రింగ్ గూఢచర్యానికి సంబంధించినవి కావచ్చని పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. ఇలాంటి పావురాలను గతంలో కొన్ని దేశాలు గూఢచార సమాచార సేకరణకు ఉపయోగించిన సందర్భాలు ఉన్నాయి. పోలీసులు పావురంపై ఉన్న కోడ్ లెటర్స్ ఏ భాషకు సంబంధించినవో, అవి ఏదైనా సందేశాన్ని కలిగి ఉన్నాయా అనే విషయాలను పరిశీలిస్తున్నారు. ఈ కోడ్ రింగ్ ఒక ట్రాకింగ్ డివైస్ లేదా గుర్తింపు ట్యాగ్ కావచ్చని కూడా భావిస్తున్నారు. పావురం ఎక్కడ నుండి వచ్చింది, దాని ఉద్దేశం ఏమిటి అనే విషయాలను తెలుసుకోవడానికి పోలీసులు విచారణ చేస్తున్నారు. అలాగే, ఈ పావురం స్థానికంగా ఉన్న ఏదైనా పక్షి సంరక్షణ కేంద్రం లేదా పరిశోధన సంస్థకు సంబంధించినదా అని కూడా ఆరా తీస్తున్నారు. పావురంపై ఉన్న కోడ్‌లను డీకోడ్ చేయడానికి లేదా దాని మూలాన్ని గుర్తించడానికి సైబర్ నిపుణులు లేదా గూఢచర్య నిపుణుల సహాయం తీసుకునే అవకాశం ఉంది. గతంలో భారతదేశంలో, ముఖ్యంగా సరిహద్దు ప్రాంతాలలో, ఇలాంటి అనుమానాస్పద పావురాలు కనిపించిన సందర్భాలు ఉన్నాయి. ఉదాహరణకు, 2020లో పంజాబ్‌లో ఒక పావురం పాకిస్తాన్ నుండి గూఢచారిగా అనుమానించి అదుపులోకి తీసుకున్నారు. కానీ తర్వాత అది సాధారణ పావురమని తేలింది. అయితే ఇది పందేపు పావురం కూడా కావొచ్చని భావిస్తున్నారు. తమిళనాడులో పావురాల పందేలు చాలా ఫేమస్. వీటిపై చాలా సినిమాలు కూడా వచ్చాయి. ప్రొఫెషనల్ గా పావురాలను పెంచి పందేల కోసం ట్రైనింగ్ ఇస్తూంటారు. వారు తమ పావురాల గమన్నాన్ని గుర్తించడానికి డివైస్ లు కూడా వాడుతున్నారు. బహుశా ఆ పావురమే బోధనలో చిక్కి ఉంటుందన్న అనుమానాలు కూడా ఉన్నాయి. పోలీసులు ఈ దిశగా కూడా దర్యాప్తు చేసే అవకాశం ఉంది. బోధన్‌లోని భవానిపేటలో కనుగొన్న ఈ పావురం స్థానికంగా గూఢచారి

# ప్రజలు శాంతియుత వాతావరణంలో.. గణేష్ నవరాత్రులు జరుపుకోవాలి..

**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం ఆగస్టు 20** శశిధర్ రెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ మందమర్రి సర్కిల్ పరిధిలోని గణేష్ మండపాల నిర్వాహకులకు విజ్ఞప్తి ప్రజలు శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలి. శశిధర్ రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్, మందమర్రి. భద్రత,బందోబస్తు కొరకే గణేష్ ఆన్‌లైన్ నమోదు విధానం తెలంగాణ రాష్ట్ర పోలీసుల వెబ్‌సైట్‌లో గణేష్ విగ్రహాల ఏర్పాటు, ఊరేగింపులకు అనుమతి కోసం తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఆన్‌లైన్ ద్వారా సేకరించిన సమాచారం కేవలం మండపం నిర్వహణ, భద్రతా ఏర్పాట్ల కొరకు మాత్రమే. ఈ సమాచారం ద్వారా.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత మరియు బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసు శాఖకు సులువుగా ఉంటుంది. పోలీస్ శాఖ ఆన్‌లైన్ ద్వారానే అనుమతి మంజూరు చేస్తుంది, అనుమతి పొందిన తర్వాతే వినాయక మండపాలను ఏర్పాటు చేసుకోవాలని తెలియజేస్తున్నాము.

**ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయు విధానం:**

అధికారిక లింక్: పైన ఇచ్చిన లింక్‌ను క్లిక్ చేసి,అందులో ఈ క్రింది వివరాలను పూర్తిగా నమోదు చేయాలి:

దరఖాస్తుదారుని వివరాలు
విగ్రహం ఏర్పాటు చేస్తున్న ప్రదేశం మరియు పోలీస్ స్టేషన్ పరిధి
విగ్రహం మరియు మండపం ఎత్తు
కమిటీ సభ్యుల పేర్లు, వారి ఫోన్ నెంబర్లు మరియు చిరునామా
విగ్రహ ప్రతిష్ట తేదీ మరియు నిమజ్జనం చేసే తేదీ, సమయం, ప్రదేశం
నిమజ్జనానికి ఉపయోగించే వాహనం వివరాలు
మండప నిర్వాహకులు మరియు వాలంటీర్ల పూర్తి వివరాలు

గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పాటించవలసిన నియమ నిబంధనలు:గణేష్ మండపాల పూర్తి బాధ్యత నిర్వాహకులదే. మండపాలకు వినియోగించే విద్యుత్ నీ సంబంధిత శాఖ వారి అనుమతితో తీసుకోవాలి. అలాగైతే ఇలాంటి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా నివారించడానికి వీలవుతుంది. వినాయక విగ్రహాలను తీసుకువచ్చేటప్పుడు మరియు అదే విధంగా, నిమజ్జనానికి తీసుకువెళ్తున్నప్పుడు విద్యుత్ తీగలను గమనిస్తూ,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రతీ మండపం వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. ప్రభుత్వం నిర్దేశించిన సమయానికే నిమజ్జనం పూర్తి చేయాలి. గణేష్ మండపాలు ప్రజా రవాణాకు అత్యవసర వాహనాలకు,మరియు ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బంది కలగని ప్రదేశంలో ఏర్పాటు చేసుకోవాలి. మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత యజమాని లేదా ప్రభుత్వ శాఖల నుండి ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి. గణేష్ మండపాల నిర్వాహకులు,కమిటీ సభ్యుల వివరాలు, మరియు వారి ఫోన్ నెంబర్లను మండపం వద్ద కనిపించేలా ఏర్పాటు చేయాలి. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు స్పీకర్లను వినియోగించరాదు. మండపాల్లో మరియు శోభాయాత్ర సందర్భంగా డీజే (డీజె)లను ఏర్పాటు చేయడంపై పూర్తి నిషేధం విధించబడింది. గణేష్ మండపం వద్ద 24 గంటలు ఇద్దరు వాలంటీర్లు పర్యవేక్షణలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో పాటు, వాటిని నియంత్రించడానికి వాలంటీర్లను నియమించాలి. అగ్ని ప్రమాదాల నివారణకు ముందుజాగ్రత్త చర్యగా మండపం దగ్గర రెండు బకెట్ల నీళ్లు,రెండు ఇసుక బస్తాలు, మరియు ఫైర్ ఎక్స్‌టింగ్విషర్ (యాంటీ-ఫైర్ ఈక్విమెంట్)ఏర్పాటు చేసుకోవాలి. గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం,పేకాట ఆడటం,అసభ్యకరమైన నృత్యాలు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం లేదా పాటలు పెట్టడం పూర్తిగా నిషేధం. ప్రతీ మండపం వద్ద విధిగా ఒక "పాయింట్ పుస్తకం" ఏర్పాటు చేయాలి. పోలీసు అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో సూచనలు వ్రాసి సంతకం చేస్తారు. మండపాల వద్ద



ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు,వస్తువులు లేదా వ్యక్తులు కనిపిస్తే, తక్షణమే డయల్ 100కు గానీ లేదా స్థానిక పోలీసులకు గానీ సమాచారం అందించాలి. సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి పుకార్లను వదంతులను నమ్మవద్దు. ఎలాంటి సందేహాలు ఉన్నా సంబంధిత పోలీసు అధికారులకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవాలి. పండుగ ప్రశాంతంగా జరిగేందుకు పోలీసు వారికి సహకరిస్తూ, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వినాయక నవరాత్రులు మరియు శోభాయాత్రను విజయవంతంగా పూర్తి చేయాలని కోరుతున్నాము.

# కాళేశ్వరంలో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

**- అధికార యంత్రాంగం, జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**అగ్నిధార న్యూస్ మంథని :** కాళేశ్వరం వద్ద గోదావరి నది నీటి మట్టం పెరుగుతుండడంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసునట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం కాళేశ్వరంలో గోదావరి, సరస్వతి ఘాట్ల వద్ద వరద ఉధృతిని ఎస్పి కిరణ్ ఖరే తో కలిసి పరిశీలించారు. బుధవారం ఉదయం 7 గంటలకు సిడబ్ల్యూసి నివేదిక ప్రకారం 12.220 అడుగులకు చేరడంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజల ప్రాణరక్షణలో యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, విద్యుత్, ఆరోగ్య తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. నది పరివాహక గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలకు ముందుగానే సమాచారం అందించడంతో పాటు లోతట్టు ప్రాంతాల ప్రజలను గుర్తించి సురక్షిత ప్రాంతాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించే చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అత్యవసర పరిస్థితులలో సేవలు అందించడానికి ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్డీ ఆర్ ఎస్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు యంత్రాంగం పరిస్థితిని నిశితంగా పర్యవేక్షించాలని ఆయన అధికారులను ఆదేశించారు. అత్యవసర సేవలకు కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన 9030632608 నంబర్ కు కాల్ చేయాలని ఆయన సూచించారు.

**ప్రజలకు సూచనలు :**

వరద పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రజలు జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. నది తీర ప్రాంతాలకు వెళ్లరాదని,వరద నీటిలో వాహన ప్రయాణాలు చేయరాదన్నారు



పిల్లలు, వృద్ధులను జాగ్రత్తగా ఉంచాలని అధికారులు జారీ చేసే సూచనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అవసరమైతే ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలన్నారు.

**ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ....**

అత్యవసర సేవలకు పోలీస్ యంత్రాంగం సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఏదేని అత్యవసర పరిస్థితిలో పోలీస్ కంట్రోల్ రూము 100 కు కాల్ చేయాలని తెలిపారు. పరిసరాల్లోకి ప్రజలు వెళ్లకుండా పోలీస్ పటిష్ట నియంత్రణ చేయాలని సూచించారు. ఎగువ ప్రాజెక్టు ల నుండి వరద వస్తున్నందున ఎప్పటికప్పుడు వరద సమాచారం ప్రజలకు చేరవేస్తూ అప్రమత్తం చేయాలని, ఎలాంటి ప్రాణ నష్టం వాటిల్లకుండా ముందస్తు రక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. అనంతరం అన్నారం వెళ్ళు రహదారిలో చంద్రుపల్లి వద్ద కాజ్ వే పై నీళ్లు చేరిన ప్రాంతాన్ని పరిశీలించారు. పూర్తిగా నీరు తగ్గే వరకు ప్రజలను ప్రయాణాలు చేయకుండా భారీ కేడింగ్ కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఇరిగేషన్, రెవెన్యూ, పంచాయతీ రాజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ రాజీవ్ గాంధీ సేవలు దేశానికే ఆదర్శం

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ద కుమార్...**

**జమ్మికుంట :** ఇల్లందకుంట మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్, ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ, 81 వ,జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ, సేవలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. రాజీవ్ గాంధీ, ప్రధానిగా ఆధునికత ప్రగతిశీల సంస్కరణలు తీసుకొచ్చి దేశానికి గొప్ప మార్గాన్ని చూపారని కొనియాడారు. సైన్స్ ని ప్రోత్సహించారు., టెలీకాం రంగంలో వినూత్న మార్పులు తీసుకొచ్చారు. శాంతి ప్రజాస్వామ్య విలువలకు తన జీవితాన్ని అంకితం చేశారని,ఈ దేశ భవిష్యత్ యువత చేతుల్లో ఉందని యువతకు అవకాశాలు కల్పించి దేశ ప్రగతికి పాటుపడాలని సంకల్పించారని. ఓటు హక్కు 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించి యువతకు గొప్ప అవకాశాన్ని కల్పించారని అన్నారు. రాజీవ్ గాంధీ,పంజాబ్ ఒప్పందం, ఇండియా మరియు శ్రీలంక ఒప్పందం వంటి శాంతి నిర్ణయాలతో ప్రపంచ మన్ననలు పొందారన్నారు. ఈ కార్యక్రమలో ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి, కనుమల్ల సంపత్, వంగ రామకృష్ణ, గౌడిశాల పరమేశ్వర్, సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, గంగారం మహేష్ పెద్ది శివకుమార్, గొడుగు మానస, మీసా రాజయ్య, భోగం సాయిరాం, తోడేటి కిషన్, బండి మల్లయ్య, మర్రి వీరారెడ్డి, గోరుకుంట్ల స్వామి, బైరెడ్డి కొండారెడ్డి, గడ్డి శ్రీనివాస్, మోతే మహేందర్, మంకు ఐలయ్య,



గొట్టే రాజశేఖర్, తాడెం దిలీప్, దంసాని తిరుపతి,రావుల రాజబాబు, దార నరేష్, రేణిగుంట రవీందర్ రావుల మోహన్ రెడ్డి,ఉప్పుల మల్లారెడ్డి,ఉప్పుల శ్రీనివాసరెడ్డి, శాతాల మధు, మారేపల్లి వంశీ,జక్కు కుమారస్వామి, ఆకనపల్లి వెంకటేష్,గుండార కిరణ్, పైడిపల్లి దేవేందర్, ఎండి అజ్గర్ పాషా, దాసరి తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు....

## కోల్ ఇండియా సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ పెంచాలి.

**సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా కు వినతి పత్రం ఇచ్చిన రిటైర్డ్ ఉద్యోగులు.**

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** బొగ్గు గని కార్మికుల కు ఉద్యోగ విరమణ చేసిన వారికి పెన్షన్ పెంచాలని కోరుతూ సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి అళవందార్ వేణు మాధవ్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు. బుధవారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని గాజుల రామారం లో జరుగుతున్న సిపిఐ నాలుగవ తెలంగాణ రాష్ట్ర మహాసభలకు విచ్చేసిన జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా కు కోల్ ఇండియా మరియు సింగరేణి విశ్రాంత ఉద్యోగుల కు కోల్ మైన్స్ పెన్షన్ స్కీం-1998 ప్రకారం కనీస పెన్షన్ రూ.1000 చెల్లిస్తున్నారు. పెన్షన్ పథకం ప్రవేశపెట్టి 27 సంవత్సరాలు గడిచిన కరువు భత్యం తో కూడిన పెన్షన్ చెల్లించక పోవడం బాధాకరం. కనుక భారత కమ్యూనిస్టు పార్టీ తరఫున కోల్ మైన్స్ పెన్షన్ స్కీం-1998 చట్టాన్ని సవరించి బొగ్గు పెన్షనర్ల కు గౌరవప్రదమైన జీవితం కొనసాగించేందుకు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య, ఉప ప్రధాన కార్య దర్శి కె.సారయ్య,కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, సలహాదారులు దమ్మలపాటి శేషయ్య మరియు కె.వీరస్వామి లు కలిసి వినతి పత్రం సమర్పించారు.

## ఘనంగా ఐటి విప్లవ పితామహుడు రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలు



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:** మహమ్మదాబాద్ మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ 81వ జయంతిని ఘనంగా నిర్వహించారు. స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాజీవ్ గాంధీ దేశాన్ని ఆధునీకరణ, ఉదారీకరణ దిశగా నడిపించి కంప్యూటర్లు, టెలికమ్యూనికేషన్ల విప్లవానికి పునాది వేశారని నేతలు స్మరించారు. మహిళలకు 33% రిజర్వేషన్, యువతకు 18 ఏళ్ల వయస్సు నుంచే ఓటు హక్కు కల్పించడం ఆయన ముఖ్య నిర్ణయాలుగా పేర్కొన్నారు. మాజి శాంతి రంగ్యా నాయక్, ఎంపిటిసిలు అక్బర్ చెన్నయ్య, మాజీ కోఆప్షన్ నెంబర్ రహీం,మండల కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడు ముకుందం, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి డి విష్ణువర్ధన్ రెడ్డి,మండల ఎస్టీసెల్ అధ్యక్షుడు శ్రీనివాస్, నర్సింలు, భాష నాయక్, శివకుమార్, రాజశేఖర్, బాల్ రాజ్ గౌడ్, సత్యం, సురేష్ గౌడ్, శీను గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## వైద్యశాఖ ఉద్యోగి సస్పెండ్

**భార్య పిల్లల బాగోగులు చూడని ఉద్యోగి.**

**సస్పెండ్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.**




**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి, ఆగస్టు -20:** తరచుగా గృహ హింసకు పాల్పడుతూ భార్యా పిల్లల బాగోగులు పట్ల శ్రద్ధ వహించని ప్రభుత్వ ఉద్యోగి ను విధుల నుండి సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలోని ఓదెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఫార్మసిస్టుగా పని చేస్తున్న కె .రవీందర్ భార్యా పిల్లలను పట్టించుకోకుండా వారి పోషణను నిర్లక్ష్యం చేస్తున్నాడని ఆయన భార్య కలెక్టరేట్లో ఫిర్యాదు చేసిందని అన్నారు. స్థానిక సఖి కేంద్రం సిబ్బంది భార్యాభర్తల ఇరువురికి కౌన్సిలింగ్ నిర్వహించడానికి ప్రయత్నించగా, కె .రవీందర్ సహకరించలేదని, గృహహింస నిరోధక చట్టం ప్రకారం జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ నోటీసులు జారీ చేసినప్పటికీ రవీందర్ కౌన్సిలింగ్ కు హాజరు కాలేదని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులు నివేదిక అందించారని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల పరివర్తన నియమావళి ప్రకారం భార్య పిల్లల పోషణను నిర్లక్ష్యం చేస్తున్న ఫార్మాసిస్టు కె రవీందర్ ను విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ ఆ ఉత్తర్వులో పేర్కొన్నారు.

## కాళేశ్వరంలో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

**అధికార యంత్రాంగం, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి :** కాళేశ్వరం వద్ద గోదావరి నది నీటి మట్టం పెరుగుతుండడంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసునట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం కాళేశ్వరంలో గోదావరి, సరస్వతి ఘాట్ల వద్ద వరద ఉధృతిని ఎస్పి కిరణ్ ఖరే తో కలిసి పరిశీలించారు. బుధవారం ఉదయం 7 గంటలకు సి డబ్ల్యూసి నివేదిక ప్రకారం 12.220 అడుగులకు చేరడంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజల ప్రాణరక్షణలో యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, విద్యుత్, ఆరోగ్య తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. నది పరివాహక గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలకు ముందుగానే సమాచారం అందించడంతో పాటు లోతట్టు ప్రాంతాల ప్రజలను గుర్తించి సురక్షిత ప్రాంతాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించే చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అత్యవసర పరిస్థితులలో సేవలు అందించడానికి ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్డీ ఆర్ ఎస్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు యంత్రాంగం పరిస్థితిని నిశితంగా పర్యవేక్షించాలని ఆయన అధికారులను ఆదేశించారు. అత్యవసర సేవలకు కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన 9030632608 నంబర్ కు కాల్ చేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ప్రజలకు సూచనలు చేశారు

# దేశం కోసమే బతికిన మహానేత

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా వనపర్తి పట్టణ ప్రధాన కోడలిలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, రాజీవ్ గాంధీ విగ్రహానికి గజమాల వేశారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ, 1984–1989 మధ్యకాలంలో ప్రధాని రాజీవ్ గాంధీ భారతదేశానికి ఆధునీకీకరణ దిశగా మార్గనిర్దేశం చేసిన మహానేత అని తెలిపారు. ఆయన హయాంలో గ్రామపంచాయతీలకు హక్కులు కల్పించి పల్లె పాలనలో ప్రజలకు ప్రత్యక్ష భాగస్వామ్యం కల్పించారని, గ్రామీణాభివృద్ధి కోసం పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. పేదరిక నిర్మూలన, గ్రామీణ ఉపాధి, నవోదయ విద్యాలయాల స్థాపన, మహిళల శిక్షణ, బాలల పోషణ వంటి అనేక పథకాల ద్వారా సమాజానికి మార్గదర్శకుడిగా నిలిచారని గుర్తుచేశారు. అదేవిధంగా దేశంలో కంప్యూటర్ వినియోగాన్ని ప్రభుత్వ రంగంలో ప్రవేశపెట్టి టెలికాం, బ్యాంకింగ్, విద్యారంగాల్లో ఆధునిక విప్లవానికి బీజం వేశారని అన్నారు. 73వ రాజ్యాంగ సవరణకు పునాది వేసినది రాజీవ్ గాంధీ పాలనా కాలమేనని, గ్రామస్థాయిలో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసినదీ ఆయనదేనని చెప్పారు. రాజీవ్ గాంధీ తీసుకొచ్చిన పథకాలు దేశానికి ఉపాధి, విద్య, సాంకేతికత రంగాల్లో కొత్త దారులు



చూపాయని, ఆయనను "ఇండియా టెక్నాలజీ విప్లవ పితామహుడు"గా గుర్తిస్తారని చిన్నారెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఆయన ఆశయాలను కొనసాగించి, రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయడం తమ బాధ్యతగా భావించాలన్నారు. తరువాత వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్, రాష్ట్ర మైనార్టీ నాయకులు కమర్ మియా, జిల్లా ప్లీడర్ కిరణ్ కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ బాబా, సేవాదళ్ అధ్యక్షుడు జానకి రాములు, మండల అధ్యక్షుడు నారాయణ, పెద్దమందడి మండల అధ్యక్షుడు సి. పెంటన్న యాదవ్, జిల్లా ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు రోహిత్, ఎఐసిసి ఉపాధ్యక్షులు నాగార్జున, యూత్ కాంగ్రెస్ నాయకులు రాగి అక్షయ్, ఇర్ఫాన్, ఇతర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా నీట్ పీజీలో 16వ ర్యాంక్



**అగ్నిధార వనపర్తి జిల్లా:** వనపర్తి యువకుడు సురవరం రిత్విక్ రెడ్డి 2025 నేషనల్ ఎలిజిబిలిటీ అండ్ ఎంట్రన్స్ టెస్ట్ పరీక్షల్లో అఖిల భారత స్థాయిలో 16వ ర్యాంక్ సాధించి జిల్లా గౌరవాన్ని పెంచాడు. రిత్విక్ హాల్‌టికెట్ నం. 25661193260, సాధించిన మార్కులు 684 పొంది దేశంలో 16వ ర్యాంకు సాధించాడు. ఈ సందర్భంగా ఆయన తల్లిదండ్రులు స్వప్న, భాస్కర్ రెడ్డిలు ఆనందం వ్యక్తం చేస్తూ "ఈ విజయానికి రిత్విక్ కష్టపడి చదివిన శ్రమతో పాటు తాతయ్య, నానమ్మల ఆశీర్వాదం కూడా తోడైంది. మా కుటుంబానికి ఇది గర్వకారణం" అన్నారు. అగ్ని ధార రిపోర్టర్‌తో మాట్లాడుతూ రిత్విక్ రెడ్డి "రెండు చిన్న తప్పిదాల వలన రెండవ ర్యాంక్ చేజారింది. అయితే దేశంలో 16వ ర్యాంక్ రావడం నాకు గర్వంగా ఉంది" అని పేర్కొన్నారు. రిత్విక్ విజయం వనపర్తి పట్టణంలో ఆనందాన్ని నింపింది. బంధుమిత్రులు, అభిమానులు ఫోన్ ద్వారా అభినందనలు తెలియజేస్తూ త్వరలో శాలువాలతో ఘన సన్మానం చేయనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## పాఠశాలలకు దసరా సెలవులు

**అగ్నిధారన్యూస్ వనపర్తి జిల్లా:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు 2025–లో ఇవ్వబోయే దసరా సెలవుల అధికారిక వివరాలు ఇప్పుడు వెల్లడి అయ్యాయి. ప్రభుత్వ విద్యాశాఖ ప్రకారమే, సెప్టెంబరు 21 నుండి అక్టోబరు 3 వరకూ మొత్తం 13 రోజుల పాటు సెలవులు ఉంటాయని ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు: సెలవుల ప్రారంభం: సెప్టెంబరు 21, 2025 (ఆదివారం) సెలవుల ముగింపు: అక్టోబరు 3, 2025 (శుక్రవారం) మొత్తం: 13 రోజులు పాఠశాలలు మూసివేయబడి ఉంటాయి. అంతేకాక, ఈ సెలవుల సరికి పాఠశాలలు తమ అభ్యాస ప్రణాళికలు (విద్యార్థుల ట్రావెల్ ప్లాన్, పరీక్ష సమయరేఖ) ముందుగానే సర్దుబాటు చేసుకోవాలని సూచనలూ కూడా జారీ చేయబడ్డాయి.

# మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్సీ పరామర్శ

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామానికి చెందిన కామ్రేడ్ వెంకట్ రెడ్డి సతీమణి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సి పిఎం నాయకురాలు విజయమ్మ అనారోగ్యంతో బాధపడుతు హైదరాబాదులోనీ వారి నివాసంలో మరణించడం జరిగినది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ గోరటి వెంకన్న మార్చాల గ్రామానికి చేరుకొని విజయమ్మ మృతి పట్ల ప్రగాడ సంతాపం తెలుపుతూ వారి కూతుర్లు సుమలత,సునీతల ను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు చిలక బాల్రెడ్డి, బి అంజనేయులు,ఏపీ. మల్లయ్య, పరుశురాములు, కిషోర్, మాజీ యుటిఎఫ్ నాయకులు నిరంజన్, రంగారెడ్డి జిల్లా నాయకులు కానుగుల వెంకటయ్య,



పిప్పల శివశంకర్, చెన్నయ్య, గ్రామ పంచాయతీ యూనియన్ మండల ఉపాధ్యక్షురాలు మైసమ్మ, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం




**అగ్నిధారన్యూస్ వనపర్తి జిల్లా:** రాష్ట్రంలో పెరుగుతున్న ఎరువుల కొరత రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందని హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ,ప్రభుత్వం సమయానికి ఎరువులు సరఫరా చేయడంలో విఫలమవుతున్నదని విమర్శించారు. పంటలు నేలలో ఉన్నప్పుడే ఎరువులు అందుబాటులో రాకపోవడం వల్ల రైతు నష్టపోతున్నాడని ఆయన అన్నారు. వ్యవసాయమే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక, రైతు బతకలేకపోతే సమాజం ముందుకు సాగదని స్పష్టం చేశారు. రైతు సమస్యల పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, రైతు సంఘాల ప్రతినిధులు కూడా తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

## ఘనంగ కడ్తల్ మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**కడ్తల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి నివాళీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానిగా రాజీవ్ దేశంలో అనేక విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. ఐటీ, టెలికాం రంగాల పురోగతికి ఎనలేని కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ,కాంగ్రెస్ పార్టీ నాయకులు గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు బిచ్చ నాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు తది తరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో గ్రామ దేవతలకు బోనాలు సమర్పించిన భక్తులు

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామలో బోనాల వేడుకలు అత్యద్భ భక్తిశ్రద్ధలతో జరిగాయి గ్రామదేవతలకు పోతు రాజు. పోచమ్మ. మైసమ్మ. ఈదమ్మ. దేవతలకు భక్తులు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు అనంత రం అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు యువకులు కేరింతల మధ్య బోనాలు ఊరేగింపు నిర్వహించారు గ్రామస్తులంతా పోతురాజు ,పోచమ్మ, మైసమ్మ, ఈదమ్మ, బోనాలు ఊరేగింపులో డబ్బుడోలు వాయిద్యాల నడుమ శివశక్తుల పూనకాలు యువకులు పిల్లలు కేరింతలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి బోనాల సందర్భంగా గౌడ కులస్తుల ఈరబోనం గ్రామస్తులని ఎంతగానో ఆకట్టుకుంది వీర బోనం నిర్వాహకులు బాదేపల్లి సాయిలు మాట్లాడుతూ గ్రామ దేవతల ఆశీర్వాదంతో గ్రామ ప్రజ



లు పాడి పంటలతో రైతులంతా సంతోషంగా ఉండాలని అమ్మ వారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాములు. బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు సత్యనారి దశరథం కన్నారావు భాస్కర్ గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సామాజిక సేవలో అగ్రగామిగా లయన్స్ క్లబ్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** సమాజంలో సామాజిక సేవలు అందించడంలో లయన్స్ క్లబ్ కల్వకుర్తి అగ్రగామిగా కొనసాగుతున్నదని లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ జూలూరు రమేష్ బాబు కితాబు ఇచ్చారు. బుధవారం క్లబ్ ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ప్రయాణికులు300 మందికి అన్న ప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ గవర్నర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే వందల కోట్ల రూపాయలు సేవలు అందించడంలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ పాత్ర గొప్పదన్నారు. ఎంతోమందికి కంటి చికిత్సలు నిర్వహించి ప్రత్యేకమైన మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి సేవలు అందిస్తున్నారని తెలిపారు. లైన్స్ క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో మరిన్ని సేవలందించాలని రమేష్ బాబు సూచించారు. నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడుబచ్చు రామకృష్ణ మాట్లాడుతూ సమాజంలోని పేద వర్గాలకు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో సేవలు అందిస్తున్నారు. సేవలకు ప్రత్యేకం లైన్స్ ఇంటర్నేషనల్ అన్నారు. క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ కల్మిచర్ల రమేష్ మాట్లాడుతూ సేవలతోనే సార్థకత లభిస్తుందన్నారు. జూలూరు రమేష్ బాబు జన్మదిన సందర్భంగా పేదలకు భోజనం అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు క్లబ్ అధ్యక్షుడు చిగుళ్లపల్లి శ్రీధర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కల్మచర్ల గోపాల్, మెంబర్షిప్ కమిటీ చైర్మన్ గుబ్బా కిషన్, పోలారాజేందర్ అప్పయ్యపల్లి శ్రీనివాస్, జూలూరు సత్యం, జూలూరు ప్రకాష్, పాలకూర రవి గౌడ్, దార మౌని గణేష్, శివ, జగదీశ్వర్ ,గోవిందు చంద్రయ్య, బాదం రాఘవేందర్,గుగ్గిలాషంకర్, జూలూరు సాయిబాబు, నారాయణ రాజు తదితరులతోపాటు పలువురు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు... విగ్రహానికి పూలమాలాలు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఆమనగల్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జగన్ ఆధ్వర్యంలో దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానిగా రాజీవ్ గాంధీ దేశంలో అనేక విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. ఐటీ, టెలికాం రంగాల పురోగతికి ఎనలేని కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు,మాజీ మండల అధ్యక్షుడు మంగ్లీ రాములు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మానయ్య, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. దేశంలో అనేక విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. ఐటీ, టెలికాం రంగాల పురోగతికి ఎనలేని కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు,మాజీ మండల అధ్యక్షుడు మంగ్లీ రాములు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మానయ్య, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తలకొండపల్లి మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి నివాళీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానిగా రాజీవ్ దేశంలో అనేక విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. ఐటీ, టెలికాం రంగాల పురోగతికి ఎనలేని కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో



మార్కెట్ డైరెక్టర్ అజీమ్,మైనార్టీ సెల్ అధ్యక్షుడు హరిఫ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రేణు రెడ్డి,యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాజేందర్,తది తరులు పాల్గొన్నారు.


# ఘనంగ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ బడుగు బలహీన వర్గాలకు చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ అండ్ విజిలెన్స్ కమిటీ మెంబర్ జిల్లెల్ల రాములు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లేపల్లి జగన్, మాజీ కౌన్సిలర్లు చిన్న రాంరెడ్డి, ఎజాస్, ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షుడు వాస శేఖర్,



నాయకులు వర్కాల భాస్కర్ రెడ్డి, ముత్యాలు పాండు రంగారెడ్డి ఆంజనేయులు మాజీ సర్పంచ్ బాలరాజు జమ్ముల శ్రీకాంత్ సంతు యాదవ్, నాని యాదవ్, రేష్మ బేగం రెహానా బేగం దున్న సురేష్, సుభాని నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## దశరథ్ నాయక్ నీ సన్మానించిన గోలి శ్రీనివాసరెడ్డి రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కడ్తాల్ మండల కేంద్రంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్ జన్మదినం సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన నివాసంలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి,ఆయనతో పాటు కల్వకుర్తి మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడ్మ సత్యం, సింగల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్,బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ జెడ్పీటీసి జన్మదిన వేడుకలు





**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కడ్తాల్ మండల కేంద్రంలో మాజీ జెడ్పిటిసి రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. కార్యకర్తలు అభిమానుల మధ్యన దశరథ్ నాయక్ భారీ ర్యాలీతో బయలుదేరి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి కేక్ కట్ చేశారు. తమ అభిమాన నాయకుడి జన్మదిన వేడుకలను కార్యకర్తలు పండగల జరుపుకున్నారు. శాలువాలు పూలమాలలు బాణసంచాలు పేర్చి తమ అభిమాన నాయకుడిపై వారికున్నా అభిమానాన్ని చాటుకున్నారు. 24 గంటలు ప్రజాసేవ అంటూ ప్రజల నడుమ కనిపించే తమ అభిమాన నాయకుడిని జన్మదిన జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని కార్యకర్తలు తెలిపారు. అధికారం ఉన్న లేకున్నా ఎల్లవేళలా తమ కష్టాలను తీర్చడానికి మండలంలో ఒక నాయకుడు ఉన్నాడని భరోసా తమకు ఉందని తెలిపారు. దశరథ్ నాయక్ జన్మదిన సందర్భంగా మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారకరామారావును మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాంపాల్ నాయక్ తో కలిసి కేటీఆర్ ను కలిశారు. దశరథ్ నాయక్ కి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడమ సత్యం మాజీ వైస్ ఎంపీపీలు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచ్లు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పుట్ట మధు చేసిన వ్యాఖ్యలను ఖండించిన మంథని మండల కాంగ్రెస్ నాయకులు



**అగ్నిధార న్యూస్ మంథని :** మంగళవారం సుందిళ్ల బ్యారేజ్ దగ్గర మాజీ జెడ్పీ చైర్మన్ పుట్ట మధు చేసిన ఆరోపణలపై మంథని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం ఖండించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఐలి ప్రసాద్,తెలంగాణ బోర్డు విద్యుత్ నియంత్ర కమిటీ సభ్యులు శశి భూషణ్ కాచే, సింగల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్ లు మాట్లాడుతూ....సిరిపురం బ్యారేజ్ వద్ద ప్రెస్ మీట్ లో పుట్టమధు మాట్లాడుతూ బ్యారేజీ నుండి నీళ్లను వృధా కిందికి వదిలిపెడుతున్నారని మాట్లాడడం విడ్డూరంగా ఉందని నాయకులు అన్నారు.సరిపోయినంత భారీ వర్షం వల్ల బ్యారేజీలలో వరద నీరు చేరి బ్యారేజ్ నిండుకుండలా ఉండడం ద్వారా వరద నీటిని అధికారులు కిందికి వదులుతున్నారని ఇది కూడా తెలవకుంటే పుట్ట మధు అజ్ఞానానికే వదిలేస్తున్నామని అన్నారు.రాబోయే రోజులలో గట్టు వామన్ రావు దంపతుల హత్య కేసులో సిబిఐ విచారణలో మొదటగా అరెస్టు అయ్యే వ్యక్తి పుట్టమదని నాయకులు అన్నారు. చట్టం ముందు ప్రతి ఒక్కరు సమానమేనని ఇన్ని రోజులు వేచి చూసిన సందర్భం త్వరలోనే రాబోతున్నదని సిబిఐ ఎంక్వయిరీ లో బట్టబయలు అయితదని తెలిపారు. ఈ ప్రాంత రైతులు బ్యారేజ్ల ద్వారా నష్టపోయారే తప్ప ఈ ప్రాంత రైతులకు ఒక్క చుక్కనీరు అందించిన పాపాన పోలేదని గత ప్రభుత్వం లో బ్యారేజీల బ్యాక్ వాటర్ ద్వారా పంట పొలాలు వరద నీరు చేరి ఈ ప్రాంత రైతులు నష్టపోయారని గుర్తు చేశారు.గత ప్రభుత్వం ఈ ప్రాంత ఇసుకను దోచుకుని ప్రభుత్వాన్ని నడిపించిందని ఎద్దేవా చేశారు.తెలంగాణ ప్రజలకు అన్ని తెలుసు కాబట్టి టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దతింపి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజా ప్రభుత్వాన్ని నిర్మించారని ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి మేలు జరుగుతుందని వారన్నారు.ఈ ప్రాంత విద్యార్థిని విద్యార్థులు మంచి భవిష్యత్తు ఇవ్వాలని ఉద్దేశంతో జేఎన్టీయూ, పాలిటెక్నిక్, ఐటిఐ, డిగ్రీ, ఇంటర్ తదితర కాలేజీలను ఈ ప్రాంత విద్యార్థుల కోసం తీసుకువచ్చి మంచి విద్యను అందించాలని సంకల్పంతో మా శ్రీధర్ బాబు ముందుకెళు న్నారని నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్ ఫోరెన్సిక్ వాహనం ప్రారంభించిన రామగుండం సిపి



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** నేరానికి సంబంధించి సంఘటన స్థలంలో నిందితులను గుర్తించడంతో పాటు సాక్ష్యాధారాలను సేకరించే ఫోరెన్సిక్ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఫోరెన్సిక్ విభాగం రామగుండం పోలీస్ కమిషనరేట్ నూతనంగా మొబైల్ ఫోరెన్సిక్ వాహనాన్ని అందజేసారు. ఈ మేరకు బుధవారం ఈ వాహనాన్ని రామగుండం సిపి కార్యాలయములో పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.... ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని, అత్యాధునిక పరికరాల తో రూపొందించబడిన ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనాని రామగుండం కమిషనరేట్ పోలీసులకు మరింత మెరుగైన సేవలందించనున్నది. ఇకపై ఎద్కెనా నేరం జరిగిన ప్రదేశానికి ఫోరెన్సిక్, ఫింగర్ ప్రింట్ అధికారులు, సిబ్బంది ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనంలో చేరుకోని సంఘటన జరిగిన స్థలం నుండి రక్తమరకలు, వ్రేలిముద్రలతో ఇతర సాక్ష్యాదారాలను సేకరించి ఈ మొబైల్ వాహనంలో ఏర్పాటు చేసిన ఆధునిక పరికరాలతో పరీక్షలను నిర్వహించి సంబంధిత దర్యాప్తు అధికారికి ప్రాథమిక సాక్ష్యాధారాలను అందజేయడం జరుగుతుందని. రామగుండం పోలీస్ కమిషనర్ తెలియజేసారు.ఈ కార్యక్రమములో స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, ఏ ఓ శ్రీనివాస్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏ. రాము, అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్ ఎఫ్ ఎస్ ఎల్ మంచిర్యాల్, ఇన్స్పెక్టర్ లు రవీందర్, చంద్రశేఖర్ గౌడ్, ఆర్ఐ లు దామోదర్, మల్లేశం, ఆర్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్, సిసి హరీష్ తో ఇతర పోలీస్, క్లూస్ టీమ్, ఆర్ ఎఫ్ ఎస్ ఎల్ సిబ్బంది పాల్గొన్నారు.


## మైనింగ్ స్టాఫ్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాం

### ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం.



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** సింగరేణి లో మైనింగ్ స్టాఫ్ ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించడానికి గుర్తింపు సంఘం ఏఐటియుసి యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం పేర్కొన్నారు. బుధవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి మైనింగ్ స్టాప్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సింగరేణి లో పని చేస్తున్న మైనింగ్ స్టాఫ్ కు ఏ వన్ గ్రేడ్ నుంచి ఈ వన్ గ్రేడ్ ప్రమోషన్ ఇవ్వాలని, కోల్ ఇండియా లాగా సింగరేణి లో అలవెన్సుల పై ఆదాయపు పన్ను యాజమాన్యం చెల్లించాలని, నైట్ షిఫ్ట్ అలవెన్సు ఇవ్వాలని, ప్రతి మైన్ నుంచి మైనింగ్ స్టాఫ్ నుండి కూడా బెస్ట్ సూపర్ వైజర్ అవార్డు ఇవ్వాలని, కోల్ ఇండియా లో ఏ వన్ గ్రేడ్ లో ఉన్న ఓవర్ మెన్ లకు సెకండ్ క్లాస్ సర్టిఫికెట్ ఉన్న వారికి ఎలాంటి ఎగ్జామ్ లేకుండా ఈ2 గ్రేడ్ ఇవ్వడం జరిగిందని, సింగరేణి లో కూడా అమలు చేయాలని, గని ప్రమాదాల్లో సూపర్ వైజర్ లను మానసిక వేదింపులకు గురి చేయడం మానుకోవాలని, కే.ఎల్.ఆర్ కొత్తగూడెం సాయంత్రం బిటెక్ చేయడానికి అనుమతి ఇచ్చిన విధంగా రామగుండం రీజియన్ పరిధిలో ఉన్న జేఎన్టీయూ, మంథని, బెల్లంపల్లి రీజియన్ పరిధిలో అజ్జా మంచిర్యాల కళాశాల లో పై చదువుల కోసం అనుమతి ఇవ్వాలని, సింగరేణి లో ఓవర్ మెన్ పదోన్నతి విషయం లో ఒకే విధానం అమలు చేయాలని తదితర అంశాలపై సమావేశంలో చర్చించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. పెర్క మహేందర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను, నాయకులు ఎస్ వెంకట్ రెడ్డి, మైనింగ్ స్టాప్ రఘు మనోజ్, వినయ్ కుమార్, రవి, శ్రీనివాస రావు, రవి కుమార్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశంలో పాల్గొన్న గోలి శ్రీనివాసరెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కడ్తాల్ మండల కేంద్రంలోనీ గోలి శ్రీనివాసరెడ్డి యువసేన నాయకుడు సిద్ధిగారి నవీన్ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాగులు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురమల్ల సుభాష్ తలకొండపల్లి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి జిఎస్ఆర్ యువ సేన నాయకులు సుమన్ నాయక్,శ్రీకాంత్, మణికంఠ, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## మైసిగండి మైసమ్మ తల్లి నీ దర్శించుకున్న గోలి శ్రీనివాస్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ తల్లి నీ దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేసిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అనంతరం ఆలయ అర్చకులు గోలి శ్రీనివాస్ రెడ్డిని శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు నాగులు నాయక్,మాజీ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ సురమల్ల సుభాష్ తలకొండపల్లి మండల బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు సుమన్ నాయక్, మణికంఠ,తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర మున్నూరు కాపు సంఘం కార్యదర్శి కి ఘన సన్మానం



**అగ్నిధార న్యూస్ మంథని :** రాష్ట్ర మున్నూరు కాపు సంఘం కార్యదర్శి గా నియమితులైన మంథని కి చెందిన ఆకుల కిరణ్ ను బుధవారం మంథనిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగ సన్మానించారు.ఈ సన్మానంలో మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఐలి ప్రసాద్, కమాన్ పూర్ మండల అధ్యక్షుడు అన్వర్, మాజీ సర్పంచ్ లు దోరగొల్ల శ్రీనివాస్, మంథని కర్ణ కృష్ణ, భీముని వెంకటస్వామి మాజీ అధ్యక్షుడు, యూత్ కాంగ్రెస్ ఎరుకల ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు రాం రాజశేఖర్ కాసిపేట బాపు, సమ్మయ్య, గట్టయ్య, కొండ మహేందర్, ఎరుకల సురేష్, చంద్రు విజయ్ అరెల్లి వరుణ్, పోగుల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్న కావటి సతీష్ యాదవ్




**అగ్నిధార న్యూస్ మంథని :** మంథని మండలం కన్నాల గ్రామానికి చెందిన కీ.శే. కావటి మల్లయ్య రాజమ్మ దంపతుల కుమారుడు కావటి సతీష్ ఉస్మానియా విశ్వ విద్యాలయం ఠాగూర్ ఆడిటోరియం హైదరాబాద్ లో మంగళ వారం జరిగిన 84 కాన్వి కేషన్ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్, ఉస్మానియ విశ్వవిద్యాలయ చాన్సిలర్ జిష్టు దేవ్ వర్మా, ఇస్రో చైర్మన్ డా.వి. నారాయనన్ చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ పట్టా అందుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉస్మానియ విశ్వవిద్యాలయ వి.సి ఆచార్య కుమార్, వివిధ విభాగాల డీన్ లు, ప్రొఫెసర్లు, విద్యారులు పాల్గొన్నారు. డాక్టరేట్ అందుకున్న సతీష్ యాదవ్ ను పలువురు అభినందించారు.

## 3 రోజుల పాటు మండలాల్లో ఆధార్ సవరణ క్యాంపులు

– జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**అగ్నిధార న్యూస్ పెద్దపల్లి :** ఆగస్టు 21 నుంచి 23 వరకు 3 రోజుల పాటు మండలాల్లో ఆధార్ సవరణ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రతి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం, పెద్దపల్లి, రామగుండం పట్టణాలలో మున్సిపల్ కార్యాలయాలలో ఆగస్టు 21 నుంచి 3 రోజుల పాటు ప్రత్యేక ఆధార్ క్యాంప్ ఏర్పాటు చేశామని అన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ఆధార్ వివరాలను అప్డేట్ చేసుకోవాలని, అంగన్వాడీ కేంద్రం లబ్ధిదారులు ఆధార్ వివరాలు అప్డేట్ చేసుకుని పోషణ్ ట్రాకర్ ఎఫ్.ఆర్.ఎస్ 100 శాతం నమోదు చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# బొగ్గు రంగంలో హై పవర్ వేతనాలు అమలు చేయాలి

**సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు 15% బోనస్ సాధనకై సెప్టెంబర్ 7న హైదరాబాదులో సదస్సు.**

**హైదరాబాద్ సదస్సును విజయవంతం చేయాలి**

**ఐఎఫ్ టియు రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ.**




**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** దేశవ్యాప్తంగా బొగ్గు పరిశ్రమ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మి కుల వేతనాలపై జేబీసీసిఐ హైపవర్ కమిటీ నిర్ణయించిన ప్రకారం 2013 నుండి వేతనాలు అమలు చేయాల్సి ఉందని వేతన ఒప్పందాన్ని చేసిన ఎఐటి యుసి,ఐఎన్టీయూసీ సింగరేణిలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘంగా ఉన్నాయని జాతీయ సంఘాలుగా ఎఐటి యుసి,ఐఎన్ టియుసి,సిఐ టియు బిఎంఎస్‌లు కేంద్ర, రాష్ట్ర పాలకులకు అనుకూ లూరుగా ఉన్నా 13 ఏండ్లుగా కోల్ ఇండియాలో అమలు చేస్తున్న హెచ్ పి సి వేతనాలు సింగరేణిలో అమలు చేయించేందుకు ముందుకు రావాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ అన్నారు. కోల్ ఇండియాలో కాంట్రాక్టు కార్మికుల హైపవర్ వేతనాలు,కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు సమాన వేతనాలు చెల్లించాలని,సింగరేణిలో అన్ని విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు 15% బోనస్ చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం గోదావరిఖని ఐఎఫ్టియు కార్యాలయంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు ఎండి.రాసుద్దిన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఐ.క్రిష్ణ మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులకు ఐ పవర్ వేతనాలు 13 సంవత్సరాలుగా అమలు చేసేందుకు పూనుకోకపోవడం వల్ల లక్షల రూపాయలు కాంట్రాక్ట్ కార్మికులు నష్టపోతున్నారని అన్నారు. సింగరేణి వ్యాప్తంగా కాంట్రాక్టు కార్మికులు 18 రోజుల పాటు సమస్యల పరిష్కారణంకై నిరవధిక సమ్మె చేశారని,కడు నిరుపేద స్థితిలో కుటుంబాల గడవని పేదరికంలో ఉన్న కాంట్రాక్టు కార్మికులు తమ వేతనాలు,సౌకర్యాలు పెంచుకునేందుకు జేఏసీ పిలుపు మేరకు సమ్మెలో చురుకుగా పాల్గొన్నారని యాజమాన్య కుట్రను,సమ్మె చేస్తున్న యూనియన్లతో సంబంధం లేని వారి హామీలతో సమ్మెను విరమణ చేయడంతో కాంట్రాక్టు కార్మికులకు ఏ ఒక్క ఒప్పందం కూడా జరగకుండా విరమణ జరిగిందని ఆయన అన్నారు. కాంట్రాక్టు కార్మికుల సమైక్యత ను పెంచేందుకు సమస్యల పరిష్కారానికి సమైక్య పోరాటాలకు విశాల ఐక్య కార్యాచరణకు ఐఎఫ్ టియు సంసిద్ధంగా ఉందని ఆయన తెలిపారు.దేశవ్యాప్తంగా బొగ్గు పరిశ్రమల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు,వివిధ ప్రభుత్వ రంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికుల సమాన పనికి సమాన వేతనాలు అమలు, చట్టబద్ధహక్కులు నాలుగు లేబర్ కోడ్ల రద్దు కోసం భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్ టియు) జాతీయ స్థాయిలో ఉద్యమానికి పిలుపు నిచ్చిందని ఇందులో భాగంగా సెప్టెంబర్ 7న హైదరాబాదులో జరుగుతున్న సదస్సులో సింగరేణి కాంట్రాక్టు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కొత్తగూడెం బెల్లంపల్లి భూపాలపల్లి రామగుండం రీజియన్ లకు సంబంధించిన సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు) వర్కింగ్ ప్రెసిడెంట్ డి.బ్రహ్మానందం, ప్రధాన కార్యదర్శి ఏ.వెంకన్న సహాయకార్యదర్శిజే.సీతారా మయ్య ఈ.నరేష్ బి.అశోక్, కొండపల్లి శీను,ఎన్.సంజీవ్, మోత్కురి మల్లికార్జున్, అంజయ్య మల్లేష్ పద్మ,బుచ్చమ్మ రమేష్ శేఖర్ యాదగిరి సదానందం మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్సిటీ పీజీ కళాశాల ప్రిన్సిపల్ గా డాక్టర్ ఇనుగాల మనోహర్



**అగ్నిధార న్యూస్ గోదావరిఖని టౌన్ :** యూనివర్సిటీ పీజీ కళాశాల గోదావరిఖని ప్రిన్సిపల్ గా డాక్టర్ ఇనుగాల మనోహర్ నియమించబడ్డారు. దీనికి సంబంధించిన నియామక పత్రాన్ని శాతవాహన యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ జాస్తి రవికుమార్ జారీ చేశారు. కాగా నూతనంగా నియమించబడిన డాక్టర్ ఈ మనోహర్ కి ప్రస్తుత ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ రమాకాంత్ బాధ్యతలను అప్పగించారు. నూతనంగా ప్రిన్సిపల్ బాధ్యతలు స్వీకరించిన మనోహర్ శాతవాహన యూనివర్సిటీలోని బిజినెస్ మేనేజ్మెంట్ విభాగానికి బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ గా వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా నూతన ప్రిన్సిపల్ గా బాధ్యతలు చేపట్టిన మనోహర్ కి బోధన బోధనేతర సిబ్బంది పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రమాకాంత్, డాక్టర్ ఎన్ వి రంగప్రసాద్, డాక్టర్ రవి, డాక్టర్ ప్రసాద్, శ్యాం కుమార్, డాక్టర్ సుధ, రమ్య, శ్రీనివాస్, రవీందర్, శంకర్, కమలాకర్ మరియు ఎంబీఏ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి



**అగ్నిధార న్యూస్ మంథని :** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారులు రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి డిమాండ్ చేశారు.తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ ప్రతిపక్ష నేత ఎంపీ రాహుల్ గాంధీకి బుధవారం పోస్ట్ కార్డులు పంపించారు.అలాగే మందకృష్ణ మాదిగను కలిసి మెమోరండం సమర్పించారు. ఈ సందర్భంగా జ్యోతి రెడ్డి మాట్లాడుతూ....ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు పోస్టు కార్డుల ఉద్యమాన్ని మంథనిలో ప్రారంభించామన్నారు.తెలంగాణ ప్రభుత్వం ఉద్యమ కారులకు ఇచ్చిన 250 గజాల స్థలం, జార?ండ్ లో అమలు చేసిన విధంగా పింఛన్, గుర్తింపు కార్డులు, ఉచిత బస్సు, రైలు ప్రయాణం హామీలను వెంటనే నెరవేర్చాలని కోరారు.రాష్ట్రంలోని 33 జిల్లాల ఉద్యమకారులంతా ఈ పోస్ట్ కార్డు ఉద్యమాన్ని చేపట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం,రాష్ట్ర కార్యదర్శి లలిత ఠాగూర్, చందుపట్ల ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**అగ్ని ధార న్యూస్: శంకరపట్నం ఆగష్టు/20** శంకరపట్నం మండల కేంద్రంలో నిర్వహించిన రాజీవ్ గాంధీ జయంతి వేడుకలలో భాగంగా మాజీ జెడ్పిటిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ భారతదేశానికి సాంకేతిక పరిజ్ఞానం సాఫ్ట్ రంగాన్ని అందించిన, పేదల ఆశాజ్యోతి దివంగత మహానేత భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ అని టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం రోజున రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టిపిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. దేశ ప్రధానిగా దేశంలోని పేద బడుగు బలహీన వర్గాల కు అనేక సంస్కరణలు ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలను ప్రధానిగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ అందజేశారన్నారు. అగ్ర దేశమైన అమెరికాతో పోటీ తత్వాన్ని పెంచేందుకు భారతదేశంలో సాఫ్ట్వేర్ రంగాన్ని భారత ప్రధాన మంత్రిగా ఉన్న దివంగత మహానేత రాజీవ్ గాంధీ దేశంలో ప్రవేశపెట్టి, దేశంలో సాంకేతిక రంగంలో విప్లహాత్మక మార్పులు తీసుకురావడానికి రాజీవ్ గాంధీ దోహదపడ్డారని తెలిపారు. భారతదేశం సాంకేతిక సాఫ్ట్వేర్ రంగంలో ముందుకు దూసుకుపోవడానికి రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివని కొనియాడారు. రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా అందించిన పలు సంక్షేమ పథకాలు నేటికీ పేద బడుగు బలహీన వర్గాలకు నేటికీ అందుతున్నాయన్నారు. రాజీవ్ గాంధీ దేశ బహుజనుల గుండెల్లో నేతికి నిలిచిపోయారని రాజీవ్ గాంధీ సేవలను శ్రీనివాస గౌడ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల శాఖ అధ్యక్షులు బసవయ్య గౌడ్, కేశవపట్నం గ్రామ శాఖ అధ్యక్షుడు మొలంగూరి సదానందం, హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బండారి తిరుపతి, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఆడెపు అజయ్, మన కొండూరు యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మొహమ్మద్ షారుక్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రెడ్డి పవన్ కుమార్, మాజీ సర్పంచులు గోడిశాల రాజ కొమురయ్య, తుమ్మేటి రాజిరెడ్డి, కొత్తగట్టు మచ్చ గిరింద్ర స్వామి మాజీ చైర్మన్ ఉప్పుగల్ల మల్లారెడ్డి, నాయకులు ఇస్మాముద్దీన్, కీసర సంపత్, కవ్వ శ్రీనివాసరెడ్డి, భూమా ప్రవీణ్, సంతోష్, వీరయ్య, తో పాటు వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం, ఆగస్టు 20** స్వర్గీయ మాజీ భారత ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని మందమర్రి పట్టణ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో..కేక్ కట్ చేసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి,ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.ఈ సందర్భంగా..పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్ ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోతుకు సుదర్శన్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుల్లూరు లక్ష్మణ్ నాయకులు పైడిమల్ల నర్సింగ్ లు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ జీవితం దేశానికే అంకితం చేశారని,అతి చిన్న వయసులోనే ప్రధానమంత్రి కావడం జరిగిందని ఈ దేశంలో పేద ప్రజలు ఉండదని, ఉద్దేశంతో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీని,అలాగే ఐటి రంగాన్ని తీసుకొచ్చింది రాజీవ్ గాంధీని 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించిన ఘనత రాజీవ్ గాంధీ కి దక్కుతుందని,అలాగే బ్యాంకులను జాతీయ చేసిన ఘనత కూడా రాజీవ్ గాంధీకి దక్కుతుందని వారి కుటుంబం ఎల్లప్పుడూ పేద ప్రజల కోసం పాటుపడే కుటుంబం అని,అలాగే సోనియా గాంధీ రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేపట్టి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి,ప్రధానమంత్రి పదవిని త్యాగం చేసిన గొప్ప నాయకురాలు. సోనియా గాంధీని అలాగే రానున్న రోజుల్లో..మన దేశానికి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలని ప్రజలు కోరుకుంటున్నారని ప్రతి ఒక్కరూ..రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగించాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో..మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎం.డి జమీల్ పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కనకంరాజు ఎండి సుకూర్ పట్టణ ప్రధాన కార్యదర్శి బూడిద శంకర్ సేవాదళ్ పట్టణ అధ్యక్షులు సోతుకు ఉదయ్,బుర్ర ఆంజనేయులు,మంద తిరుమల మహంతు, అర్జున్,బండి శంకర్ గౌడ్ ఎం.డి చోటే మియా,రాయభారపు కిరణ్,సట్ల సంతోష్, మంతెన భూమయ్య, సుద్దాల రాజకుమార్, వేముల శ్రీనివాస్,దుర్గం ప్రభాకర్,ఎం.డి షరీఫ్,సోదరి తిరుపతి, సురేందర్,రాజేష్, గణేష్,లక్ష్మణ్,మల్లేష్, కిరణ్,సతీష్,సాయి, దేవేందర్,అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# మనకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి ఇంట విషాదం

**అనారోగ్య సమస్యలతో రెండో అన్న రాజేశం మృతి**

**రాజకీయ ప్రముఖులు, ఉన్నతాధికారుల నివాళి**

**అంతిమయాత్రకు తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు**



**అగ్నిధార న్యూస్:ఆగష్టు/20** మానకొండూరు ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఇంట విషాదం చోటుచేసుకుంది. బుధవారం తెల్లవారుజాము 2.30 గంటల ప్రాంతంలో రెండో సోదరుడు కవ్వంపల్లి రాజేశం (67)తుది శ్వాస వదిలారు. రాజేశం గత నెల రోజులుగా అనారోగ్య సమస్యతో బాధపడుతున్నారు. హైదరాబాద్‌లో అధునాతన వైద్య చికిత్స అందినప్పటికీ పరిస్థితి విషమించిపోవడంతో రాజేశం ను హైదరాబాద్ ఆసుపత్రి నుంచి కరీంనగర్‌లోని ఇంటికి తరలించారు. ఇంటికి చేరిన కొద్దిసేపటికే ఆయన తుది శ్వాస విడిచారు. రాజేశంకు భార్య, కుమారుడు,కుమార్తె ఉన్నారు. మృతి విషయం తెలియగానే జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, వివిధ పార్టీలకు చెందిన ప్రముఖులు అధికారులు రాజేశం స్వగృహానికి తరలివచ్చి ఆయన భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు రాజేశం కుటుంబ సభ్యులను, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను ఓదారుస్తూ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. కరీంనగర్ లోని వాల్మీకి నగర్ నుంచి ప్రారంభమైన అంతిమయాత్ర అంగడి బజార్, గాంధీ రోడ్ మీదుగా కిసాన్ నగర్ లోని శ్మశాన వాటికకు చేరింది.అంతకు ముందు కిసాన్ నగర్ లోని చర్చ్ లో రాజేశం పార్థివ దేహానికి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం కిసాన్ చేశారు. అనంతరం కిసాన్ నగర్లో గల గ్రేవ్ యార్డ్ లో క్రైస్తవ సంప్రదాయం ప్రకారం ఖననం చేశారు. ఈ సందర్భంగా క్రైస్తవ మత పెద్దలు, పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.నివాళులు అర్పించిన వారిలో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, ఆర్డీవో మహేశ్వర్, సివిల్, ట్రాఫిక్ ఏ సీపీలతోపాటు పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు పురమల్ల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, నగర మండల పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, నందగిరి రవీంద్ర చారి, గోపగోని బసవయ్య గౌడ్, బండారు రమేష్, అక్కరవేణి పోచయ్య ముదిరాజ్, ముక్కిస రత్నాకర్ రెడ్డి, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు మర్రి ఓదెలు యాదవ్, పులి కృష్ణ, పార్టీ నాయకులు తుమ్మెనపల్లి శ్రీనివాస రావు, గంకెడి లక్ష్మారెడ్డి,బుదారపు శ్రీనివాస్, బి.రాఘవరెడ్డి, తాళ్లపల్లి సంపత్ గౌడ్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, ఊట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె ఐలయ్య యాదవ్, పసుల వెంకటి, అలవాల కోటి, మాతంగి అనిల్, కొమ్మెర దేవేందర్ రెడ్డి, మడుపు శ్యామ్, ప్రేమ్ కుమార్, కొంద్ర సురేష్, కనకం అశోక్ తాళ్లపల్లి నరేష్ గౌడ్, బక్కారెడ్డి,గొల్లెన కొమురయ్య, తీగల పుష్పలత బందెల మహేందర్, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, బండారు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# మల్టీ డిపార్టుమెంటల్ కమిటీ సమీక్ష సమావేశాలు

**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం ఆగస్టు 20** సింగరేణి సంస్థ సి ఎం.డీ బలరాం ఆదేశాల అనుసారం సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలలో మల్టీ డిపార్టు మెంటల్ సమావేశాలు నిర్వహించడం జరుగింది.ఈ కార్యక్రమంలో.. భాగంగా,మందమర్రి ఏరియాలోని,కేకే 5 గని,ఏరియా వర్క్ షాప్, లో ఏరియ ఇన్చార్జి జనరల్ మేనేజర్ విజయ ప్రసాద్ కమిటీ చైర్మన్, ఆర్.వి.ఎస్.ఆర్.కే ప్రసాద్, డీ.జీ.ఎం(ఎఫ్ ఏ),ఎస్. శ్యాంసుందర్(పర్సనల్ మేనేజర్),కె.కిరణ్ కుమార్, ఎస్.ఇ,(ఐ ఈ డి),మందమర్రి ఏరియ కేకే 5 గని, ఏరియా వర్క్ షాప్ మొదటి షిఫ్ట్‌లో ఉద్యోగస్తులందరికీ మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలు నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో.. కంపెనీ యొక్క ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాలను సాధించిన విషయాలను,భూగర్భ మరియు ఓపెన్ కాస్ట్ గనులలో యంత్రాల వినియోగం సింగరేణిలో అమలు చేస్తున్న సంక్షేమ మరియు ఫైనాన్సు విషయాలను విపులంగా చర్చించారు. అదేవిధంగా కంపెనీ భవిష్యత్తు ప్రణాళికలు మరియు కంపెనీ ముందున్న సవాళ్లను కంపెనీ యొక్క లక్ష్యాలను సాధించడానికి చేయాల్సిన పనులపై చర్చించారు. గని ఉద్యోగస్తులు కంపెనీకి సూచించిన సలహాలు సూచనలు పాటించడం వల్ల ఉత్పత్తి ఉత్పాదకత పెరుగుతుందని అందరూ నిబద్ధతతో తమకు కేటాయించిన పనులను చేయడం వలన అనుకున్న లక్ష్యాలను చేరుకుంటామని తమ యొక్క పనితనాన్ని మెరుగుపరచుకోవడం వలన లక్ష్య సాధన సులువు అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కే.కే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, ఏఐటీయూసీ మందమర్రి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ కందుల శ్రీనివాస్,ఎస్. శ్యాంసుందర(ఏరియా పర్సనల్ మేనేజర్), ఆర్.వి.ఎస్.ఆర్.కే ప్రసాద్, డీ.జీ.ఎం (ఎఫ్ ఏ),కే.కిరణ్ కుమార్,ఎస్.ఈ (ఐ ఈ డి ), గ్రూపు ఇంజనీర్ రాంప్రసాద్,గని మేనేజర్ శంభూనాథ్ పాండే,సేఫ్టీ ఆఫీసర్ రమేష్, సంక్షేమ అధికారిని రవళి,ఏరియా వర్క్ షాప్ లో, వర్క్ షాప్ ఇన్చార్జ్ డి.జి.ఎం(ఈ ఎం ), ధూప్ సింగ్,డి సదానందం(ఈ.ఈ), శంకర్ మూర్తి,(ఈ.ఈ), శశిధర్ (ఈ.ఈ), ఉద్యోగులు పాల్గొన్నారు.





## ప్రభాస్ ఈ రేంజ్‌కు వెళ్తాడని ఊహించలేదు

టాలీవుడ్‌లో ప్రభాస్ తొలి సినిమా ఈశ్వర్‌లో మెప్పించిన కోలీవుడ్ ముద్దుగుమ్మ శ్రీదేవి విజయ్ కుమార్. అంతకుముందే తమిళంలో చాలా చిత్రాలు చేసిన శ్రీదేవి.. రుక్మిణి మూవీతో తెలుగులో అడుగుపెట్టింది. టాలీవుడ్‌లోనూ చాలా సినిమాల్లో తనదైన నటనతో మెప్పించింది. తెలుగులో చివరిసారిగా వీర చిత్రంలో కనిపించిన శ్రీదేవి.. చాలా ఏళ్ల తర్వాత రీ ఎంట్రీ ఇస్తోంది. నారా రోహిత్ హీరోగా వస్తోన్న సుందరకాండ మూవీలో కనిపించనుంది. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూకు హాజరైన శ్రీదేవి విజయ్ కుమార్ ప్రభాస్ గురించి ఆసక్తికర కామెంట్స్ చేసింది. ప్రభాస్ కెరీర్‌లోనే బెస్ట్ సినిమాల్లో ఒకటని.. తొలి సినిమాతోనే మాస్ హీరోగా మెప్పించారని అన్నారు. ఆ సినిమా సమయంలోనే ప్రభాస్ స్టార్ అవుతాడని మేము అనుకున్నామని తెలిపింది. కానీ ఈ రేంజ్‌కు వెళ్తాడని ఎవరు కూడా ఊహించలేదని శ్రీదేవి వెల్లడించింది. ప్రభాస్ చాలా మంచి వ్యక్తి అని.. ఒకరికి చెడు జరగాలని అస్సలు అనుకోరని అన్నారు. ఆయనది చిన్నపిల్లాడి మనస్తత్వమని శ్రీదేవి పేర్కొంది. కాగా. సుందరకాండ చిత్రాన్ని వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వంలో తెరకెక్కిస్తున్నారు. ఈ కామెడీ ఎంటర్‌టైనర్‌లో శ్రీదేవి కీలక పాత్రలో కనిపించనుంది. ఈ చిత్రంలో వృతి వాఘాని హీరోయిన్‌గా నటించారు. సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 27న విడుదల కానుంది.

## ఎస్ఎస్ఎంబీ 29 కోసం ఎస్ఎస్ రాజమౌళి కొత్త ప్రయోగం.. జంగిల్ సఫారీ రైడ్ అందుకేనా..?

గ్లోబల్ స్టార్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి సినిమా అంటే విజువల్స్ ఎలా ఉంటాయో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. జక్కన్న వీఎఫ్ఎక్స్ పార్ట్ సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లేలా ఉంటుంది. అందుకు మగధీర, ఈగ, బాహుబలి, ఆర్ఆర్ఆర్ సినిమాలే ఉత్తమ ఉదాహరణగా చెప్పొచ్చు. అందుకే భారతీయ సినీ చరిత్రలో జక్కన్న సినిమాలు చాలా ప్రత్యేకమైనవిగా నిలిచాయి. కాగా ఇప్పుడిక ఎస్ఎస్ఎంబీ 29 సినిమాతో బిజీగా ఉన్నాడు ఎస్ఎస్ రాజమౌళి. మహేశ్ బాబు లీడ్ రోల్‌లో నటిస్తోన్న ఈ మూవీ ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా రాబోతుంది. భారత్‌లో కొన్ని కీలక షెడ్యూల్స్ షూట్ చేసిన జక్కన్న టీం నెక్ట్స్ షద్యూల్ కోసం ప్రస్తుతం నైరోబిలో ల్యాండ్ అయింది. ఇప్పటికే మూవీ హీరోయిన్ ప్రియాంకా చోప్రా ప్రైడ్ ల్యాండ్స్ (సింహాలకు ఆవాసమైన సవన్నా భూభాగం)లో సఫారీ రైడ్ చేసి హైనా, హిప్పోపొటామస్, ఆస్ట్రిచ్, ఆఫ్రికన్ బఫెలో లాంటి వాటిని కెమెరాలో బంధించి ఆ ఫొటోలను ఇన్ స్టాగ్రామ్‌లో షేర్ చేసింది. ఇక ఈ ఫొటోలను చూసిన నెటిజన్లు, మూవీ లవర్స్ సినిమా గురించి ఆసక్తికర చర్చ తెరపైకి తెచ్చారు. ఇంతకీ విషయమేంటంటే ఈ సినిమా కోసం జక్కన్న సీజీ వర్క్‌కు బదులు కొత్త మెథడ్‌ను ఫాలో అవుతున్నాడని చర్చించుకుంటున్నారు. సినిమాలోని సన్నివేశాలను రియలిస్టిక్‌గా చూపించి అభిమానులను సరికొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లేందుకు జక్కన్న టీం నైరోబీలోని జంగిల్‌లో సఫారీ రైడ్ చేస్తూ ఇలా జంతువులను షూట్ చేస్తున్నారని అంటున్నారు. సెరెంగెటి నేషనల్ పార్క్ టాంజానియాతోపాటు ఇతర లొకేషన్లలో నెక్ట్స్ షెడ్యూల్ కొనసాగనుంది. అంటే సీజీకి బదులు కెమెరాతో తీసిన రియలిస్టిక్ సీన్లను సినిమాలో చూపించనున్నాడన్నమాట. మేకర్స్ ముందుగా చెప్పినట్టుగానే ఈ చిత్రం అద్భుతమైన గ్లోబల్ యాక్షన్ అడ్వెంచరస్ డ్రామా కాబోతుందని తాజా వార్తలు మరోసారి హింట్ ఇచ్చేస్తున్నాయి. ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో మాలీవుడ్ స్టార్ యాక్టర్ పృథ్వీరాజ్ సుకుమారన్ మరో కీలక పాత్రలో నటిస్తున్నాడు. మరి రాబోయే రోజుల్లో ఎస్ఎస్ రాజమౌళి టీం నుంచి ఏదైనా అధికారిక అప్‌డేట్ వస్తుందేమో చూడాలి.






## జయ్ దేవరకొండ కింగ్‌డమ్.. మాస్ సాంగ్ వచ్చేసింది!

విజయ్ దేవరకొండ హీరోగా వచ్చిన యాక్షన్ థ్రిల్లర్ కింగ్‌డమ్. గౌతమ్ తిన్ననూరి డైరెక్షన్‌లో వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద హిట్ టాక్ తెచ్చుకుంది. ఈ మూవీలో భాగ్య శ్రీ బోర్సే హీరోయిన్‌గా మెప్పించింది. జూలై 31న థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం నాలుగు రోజుల్లోనే రూ.80 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. తాజాగా ఈ మూవీ నుంచి సూపర్ హిట్ సాంగ్ మేకర్స్ రిలీజ్ చేశారు. రగిలే రగిలే అంటూ సాగే మాస్ సాంగ్ ఫుల్ వీడియోను విడుదల చేశారు. ఈ పాట విజయ్ ఫ్యాన్స్‌ను తెగ ఆకట్టుకుంటోంది. ఈ పాటకు అనిరుధ్ రవిచందర్ సంగీతమందించారు. కాగా.. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు.



## ట్విస్ట్‌తో ఓటీటీలోకి పవన్ కల్యాణ్ హరిహరవీరమల్లు.. ఇంతకీ ఏం మార్పులు చేశారో తెలుసా..?

టాలీవుడ్ యాక్టర్ పవన్ కల్యాణ్ టైటిల్ రోల్ పోషించిన చిత్రం హరిహరవీరమల్లు జ్యోతికృష్ణ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం రెండు పార్టులుగా తెరకెక్కుతుండగా హరిహరవీరమల్లు పార్ట్-1 జులై 24న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైంది. అయితే భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద అభిమానులను నిరాశపరిచింది. సినిమాలో వచ్చే కొన్ని సన్నివేశాలపై భారీ ఎత్తున ట్రోల్స్ వెల్లువెత్తాయి. కాగా థియేటర్లలో అంతగా ఇంప్రెస్ చేయలేకపోయిన ఈ చిత్రం ఓటీటీలో తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు రెడీ అయింది. కేవలం నాలుగు వారాల వ్యవధిలోనే ఓటీటీలోకి ఎంట్రీ ఇచ్చింది హరిహరవీరమల్లు. ఈ మూవీ ప్రస్తుతం పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది. కాగా పలు మార్పులతో ఓటీటీ వెర్షన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు మేకర్స్. ఓటీటీ మూవీ లవర్స్ కోసం కొన్ని సన్నివేశాలను ట్రిమ్ చేశారు. వీఎఫ్ఎక్స్ హార్స్ రైడింగ్ సెకండాఫ్‌లో పవన్ కల్యాణ్ విల్లు ఎక్కుపెట్టే సన్నివేశాలపై ప్రేక్షకులు, అభిమానుల పెద్ద ఎత్తున ట్రోల్స్ వచ్చిన విషయం తెలిసిందే. తుఫాను వచ్చే సమయంలో వారి మధ్య జరిగే ఘర్షణకు సంబంధించిన సీన్లను తీసివేశారట. ఓటీటీ వెర్షన్‌లో ఈ సన్నివేశాలను పూర్తిగా తొలిగించారని ఇన్‌సైడ్ టాక్. కొత్త వెర్షన్ ప్రకారం అసుర హననం పాట తర్వాత పార్ట్ 2 అనౌన్స్‌మెంట్‌తో సినిమా ముగియనుంది. బాబీ డియోల్‌తో ఎదురుపడే సన్నివేశాలు, సైక్లోన్ ఫైట్ సహా 15 నిమిషాలు ఓటీటీ వెర్షన్‌లో తీసేశారని ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. ఈ కట్స్ తీసేయగా ప్రస్తుతం హరిహరవీరమల్లు ఓటీటీ రన్‌టైం 2 గంటల 33 నిమిషాలన్నమాట. మరి ఓటీటీలో ఎలాంటి ఇంప్రెషన్ కొట్టేస్తుందో చూడాలి. పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన ఈ మూవీలో ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించింది. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించాడు. ఈ మూవీని ఏఎం రత్నం సమర్పణలో మేఘ సూర్య ప్రొడక్షన్ బ్యానర్‌పై ఏ దయాకర్‌రావు నిర్మించారు.



Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com